


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 269 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల మంగళవారం 2 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 269 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA TUE 2 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ...

### తీవ్రంగా స్పందించిన జనసేన పార్టీ

- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు జనసేన సభకు అనుమతి నిరాకరణ
- పార్కింగ్ సమస్యను కూడా ఓ కారణంగా చూపి కార్యక్రమానికి బ్రేకులు
- ప్రభుత్వ నిర్ణయం అర్థరహితమంటూ జనసేన పార్టీ తీవ్ర ఆగ్రహం
- నిత్యం కార్యక్రమాలు జరిగే చోట తమకే ఎందుకు అడ్డంకులని ప్రశ్న
- కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అనుమతి ఇవ్వలేదని పార్టీ ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:తెలంగాణలో పవన్ కల్యాణ్ తలపెట్టిన 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ'కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై

- మిగతా 2లో

## తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం అసాధ్యం



- మతపరమైన విభజనపై బీజేపీ నిలబడి ఉందన్న కూనంనేని
- తెలంగాణలో జైత్రయాత్ర చేయబోతున్నామని ఆ పార్టీ నేతలు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా
- ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని సీపీఐ శ్రేణులకు పిలుపు

పెన్ పవర్ డెస్క్:సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బీజేపీపై ధ్వజమెత్తారు. ఆ పార్టీ మతపరమైన విభజన, మతం అనే సౌధంపై నిలబడి ఉందని తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీజేపీ దండయాత్ర, జైత్రయాత్ర చేయబోతోందంటూ ఆ పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని, అయితే ఇక్కడ వారు కొన్ని సీట్లు గెలవొచ్చేమో కానీ అధికారంలోకి రావడం మాత్రం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

- మిగతా 2లో



## పవన్ కల్యాణ్ తెలంగాణలో సభ పెట్టుకోవచ్చు

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటై పన్నెండేళ్లు పూర్తయిన తర్వాత కూడా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య బీఆర్ఎస్ పార్టీ కావాలనే

- మిగతా 2లో

## వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తే

- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వైసీపీ దుష్ట రాజకీయాలకు పాల్పడుతోందన్న జనార్దన్ రెడ్డి
- కూటమి కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు
- వైసీపీ నేతలకు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదని వ్యాఖ్య

- మిగతా 2లో



## తమిళనాడులో పోరు ఇక డీఎంకే, టీవీకే మధ్యే

- తమిళనాడులో రాజకీయ పోరు ఇక డీఎంకే, టీవీకే మధ్య మాత్రమేనని స్పష్టీకరణ
- తనది ప్రజలందరి ప్రభుత్వమని, రాష్ట్ర హక్కుల విషయంలో రాజీపడబోనని హామీ
- హార్స్ ట్రేడింగ్ ఆరోపణలను ఖండిస్తూ, ప్రత్యర్థులపై విమర్శలు
- తాను ముఖ్యమంత్రిని కాదని, ప్రజలకు మొదటి సేవకుడినని వ్యాఖ్య
- తన వస్త్రధారణపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టిన విజయ్

- మిగతా 2లో





## చెట్టు నుంచి దింపిన తాజా కల్లు రుచి చూసిన చంద్రబాబు...

- కాకినాడ జిల్లాలో కల్లుగీత కార్మికుడి ఇంటికి వెళ్లిన సీఎం చంద్రబాబు
- పోలరపు సింహాచలం అనే కార్మికుడికి స్వయంగా పింఛను అందజేత
- కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలని అధికారులకు ఆదేశం
- గీత కార్మికుల కష్టాలు తెలుసుకుని తాటికల్లు రుచిచూసిన సీఎం

పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమవుతున్నారు. సోమవారం కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గంలోని చామవరం గ్రామంలో పర్యటించిన ఆయన, కల్లుగీత కార్మికుడు పోలరపు సింహాచలం ఇంటికి స్వయంగా వెళ్లారు. ఆయనకు రావాల్సిన పింఛనును చేతికి అందించి ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా సింహాచలం కుటుంబ సభ్యులతో మాట్లాడిన సీఎం, వారి జీవన విధానం గురించి ఆరా తీశారు. అత్యంత శ్రమతో కూడిన కల్లుగీత వృత్తిలోని కష్టనష్టాలు, ఆదాయం వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో, తమకు సొంత ఇల్లు లేదని సింహాచలం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, ఆయన తక్షణమే స్పందించారు. ఆ కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. అనంతరం, తాటి చెట్టు నుంచి

- మిగతా 2లో

## కడుపు మంటతోనే రాష్ట్రంలో వైసీపీ కుట్రలు

### తుని సభలో చంద్రబాబు ఫైర్

- తుని నియోజకవర్గంలో పేదల సేవలో సభ
- వైసీపీని ఏకిపారేసిన సీఎం చంద్రబాబు
- సుపరిపాలన చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శలు
- నంద్యాలలో వైఎస్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తేనని ఆరోపణ
- కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.65,887 కోట్లకు పైగా పెన్షన్లు పంపిణీ చేశామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలనా యజ్ఞం చేస్తుంటే, ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ నేతలు రాక్షసుల్లా ఆటంకాలు సృష్టిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం కోల్పోయిన కడుపు మంటతోనే రాష్ట్రంలో విద్వేషాలు రగిల్చేందుకు అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని చామవరంలో సోమవారం జరిగిన 'పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలను ఏకిపారేశారు.

**సుపరిపాలన చూసి ఓర్వలేకే కుతంత్రాలు**

గత ఐదేళ్ల పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తుంటే, వైసీపీ ఇంకా విధ్వంసాన్ని కొనసాగించే ప్రయత్నంలోనే ఉందని చంద్రబాబు విమర్శించారు. "సుపరిపాలన చూసి ఓర్వలేక గొడ్డలి పార్టీ కుట్రలు చేస్తోంది. వివేకానంద రెడ్డిని గొడ్డలితో నరికి చంపి గుండెపోటు

- మిగతా 2లో

## పారదర్శకతే లక్ష్యం.. టీజీపీఎస్సీలో కీలక సంస్కరణలు




- టీజీపీఎస్సీలో ఇకపై అన్ని పరీక్షలు కంప్యూటర్ ఆధారితంగానే
- ఓఎంఆర్ కంటే కంప్యూటర్ విధానమే అత్యంత సురక్షితం అన్న చైర్మన్
- పరీక్షకు గంట ముందు కూడా ప్రశ్నపత్రం తయారు చేయవచ్చని వెల్లడి
- పారదర్శకత కోసం ప్రతి 2-3 నెలలకు మీడియా సమావేశం ఏర్పాటు
- అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదని వ్యాఖ్య

- మిగతా 2లో



## మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌తో ఏపీ మంత్రి నారా లోకేష్ భేటీ

- ముంబైలో మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్‌తో నారా లోకేష్ భేటీ
- ఏపీలో పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధిపై చర్చలు
- ఎయిర్‌ట్రంక్ సీఈఓతో సమావేశమై వైజాగ్‌కు ఆహ్వానం
- విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన ఎయిర్‌ట్రంక్
- ఏపీకి ఐటీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పర్యటన

- మిగతా 2లో

## పవన్ ను ఎంత అణచివేస్తే అంత పైకిలేస్తాడు




- పవన్ సభకు హైదరాబాదులో అనుమతి నిరాకరణ
- కష్టపడి, వైఫల్యాల నుంచి పైకి వచ్చిన వ్యక్తి పవన్ అని నాగబాబు వ్యాఖ్య
- పవన్‌ను అణచివేయాలని చూస్తే అది ఆయనకే విజయంగా మారుతుందంటూ ట్వీట్
- పవన్ సాధించే విజయం సాధారణమైనది కాదని, చరిత్రగా నిలిచిపోతుందని ధీమా
- ప్రస్తుతం జరుగుతున్నది కూడా అదేనన్న నాగబాబు

- మిగతా 2లో

## ఏపీలో సహా వివిధ రాష్ట్రాల్లో రాజ్యసభ ఎన్నికలు.. షెడ్యూల్ విడుదల

- దేశవ్యాప్తంగా 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం
- ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ద్వైవార్షిక ఎన్నికలు
- బీహార్, కర్ణాటకలో శాసనమండలి స్థానాలకు కూడా ఎన్నికలు
- జూన్ 18న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు
- కేంద్ర ఎన్నికల సంఘం అధికారికంగా నోటిఫికేషన్ జారీ

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# లగ్జరీ సీఎం డీకే..!!

## చంద్రబాబు రికార్డ్లు బ్రేక్, మూడో ప్లేసులో దళపతి

–కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు స్వీకరించడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. జూన్ 3న డీకే కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సమయంలో డీకే లగ్జరీ లైఫ్ స్టైల్ పై సోషల్ మీడియాతోపాటు, పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ డిబేట్ నడుస్తోంది. రాజకీయాల్లో తనదైన వ్యూహాలతో 'ట్రబుల్ షూటర్'గా పేరొందిన డీకే స్టైల్ మెయింటెన్ చేయడంలోనూ కింగే అనిపించుకుంటున్నారు. ఆయన వాడే బ్రాండ్స్, వాటి ధరలు చూస్తే సామాన్యులకే కాదు, సెలబ్రిటీలకు సైతం మైండ్ బ్లాక్ అవుతోందని అంటున్నారు. ాశ్రీంశీ =ఋుం – జనసేన సభకు అనుమతి నో ! మెడలోని స్కార్ఫ్ ధర రూ. లక్ష! కాబోయే ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఏ పబ్లిక్ మీటింగ్‌కు వచ్చినా, ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడినా ఆయన మెడలో ఒక స్కార్ఫ్ ప్రత్యేకంగా ఆకర్షిస్తుంది. అయితే అది ఏదో సాదాసీదా స్కార్ఫ్ అనుకుంటే పొరపాటే. అంతర్జాతీయ లగ్జరీ బ్రాండ్ అయిన 'లూయిస్ విట్టన్' కశ్మీర్ కలెక్షన్‌కు చెందిన ఆ స్కార్ఫ్ ధర అక్షరాల రూ. 1 లక్ష పైమాటేనని అంటున్నారు. ఇక ఆయన లైఫ్‌స్టైల్‌లో స్కార్ఫ్ మాత్రమే కాదు.. చేతికి పెట్టుకునే వాచీలు కూడా నెక్ట్స్ లెవెల్ అంటున్నారు. డీకే శివకుమార్ కలెక్షన్‌లో ప్రపంచ ప్రసిద్ధి చెందిన లగ్జరీ వాచీలు ఉన్నాయి. ప్రస్తుతం ఆయన ధరిస్తున్న 'కార్టియర్ శాంటోస్' వాచ్ ధర సుమారు రూ. 50 లక్షలు ఉంటుందని చెబుతున్నారు. అదేవిధంగా ప్రత్యేక సందర్భాల్లో ఆయన పెట్టుకునే 'రోలెక్స్ కాస్మోగ్రాఫ్' వాచ్ ధర దాదాపు రూ. 1 కోటి వరకూ ఉంటుందని సమాచారం.

డీకే' మోనోగ్రామ్ షర్టులు డీకే శివకుమార్ ధరించే వైట్ కుర్తాలు, షర్టులు కూడా సాదాసీదావి కావు అని చెబుతున్నారు. ప్రత్యేకంగా ఆర్డర్ ఇచ్చి కుట్టించుకునే ఈ దుస్తుల కఫ్‌లు లేదా ఛాతీ భాగంపై 'ఎస' అనే అక్షరాలు చిన్నగా ఎంబ్రాయిడరీ చేసి ఉంటాయని అంటున్నారు. ఈ పర్సనల్ మోనోగ్రామ్ స్టైల్ ఆయన బ్రాండ్‌ను మరింత ఎలివేట్ చేస్తోందని చెబుతున్నారు. ఇక కేవలం లూయిస్ విట్టన్ మాత్రమే కాదు.. గూచీ, ఫెర్రాగామో, బర్‌బెర్రీ, ఫెండీ వంటి ప్రపంచ ప్రసిద్ధ బ్రాండ్ల క్యాష్మీర్ స్కార్ఫ్‌లను కూడా ఆయన వాడుతుంటారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, అత్యంత స్టైలిష్ పొలిటీషియన్‌గా పేరొందిన ఎస్.ఎమ్. కృష్ణ లగ్జరీ స్టైల్ చూసే డీకే కూడా ఈ బ్రాండెడ్ లైఫ్‌స్టైల్‌కు ఇన్స్పైర్ అయ్యారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

దేశంలోనే అత్యంత ధనిక సీఎం! అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ూణ=) గణాంకాల ప్రకారం.. డీకే శివకుమార్‌కు రూ. 1,400 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయి. ఈ భారీ ఆస్తులతో ఆయన దేశంలోనే అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించబోతున్నారు. డీకే శివకుమార్ తన ఆస్తులతో అత్యంత ధనిక సీఎంగా తొలి స్థానం ఆక్రమిస్తుండగా, ఇప్పటివరకు ధనిక ముఖ్యమంత్రిగా ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు రెండో స్థానానికి దిగిపోతున్నారు. ఇప్పటివరకు రూ. 931 కోట్ల ఆస్తులతో దేశంలోనే అత్యంత ధనిక సీఎంగా చంద్రబాబు ఉండేవారు. ఇక రాజకీయాల్లోకి వచ్చిన తొలి ప్రయత్నంలోనే సీఎం పీఠాన్ని దక్కించుకున్న కోలీవుడ్ స్టార్ విజయ్.. రూ. 648 కోట్ల ఆస్తులతో మూడో స్థానంలో నిలిచారు.

## తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం అసాధ్యం

- మొదటి పేజి తరువాయి

దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, అందువల్ల సీపీఐ శ్రేణులు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల వ్యూహాన్ని ప్రకటిస్తూ, పొత్తులు ఉంటే కనీసం 5 స్థానాల్లో, లేనిపక్షంలో కనీసం 15 నియోజకవర్గాల్లో పోటీ చేసేలా పార్టీ సన్నద్ధం కావాలని కూనంనేని పేర్కొన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో బలమైన 40 నియోజకవర్గాలను గుర్తించామని, అక్కడ ఆగస్టు 6 నుంచి 15 వరకు ప్రత్యేక పాదయాత్రలు చేపడతామని వెల్లడించారు. ఈ యాత్రల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలతో పాటు స్థానిక సమస్యలను ప్రజల ముందుకు తీసుకెళ్తామన్నారు. అలాగే ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై జరుగుతున్న వేధింపులకు వ్యతిరేకంగా జూన్ 4న, ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై జూన్ 15న ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని, సెప్టెంబర్ 28న 'ఛలో ఢిల్లీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు.

## ఏపీలో సహా వివిధ రాష్ట్రాల్లో రాజ్యసభ ఎన్నికలు.. షెడ్యూల్ విడుదల

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఖాళీ అవుతున్న 27 రాజ్యసభ స్థానాలు, మూడు రాష్ట్రాల్లోని శాసనమండలి స్థానాల భర్తీకి ఎన్నికల ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఈ మేరకు అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో సోమవారం ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది.

ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, నామినేషన్లు దాఖలు చేయడానికి జూన్ 8 చివరి తేదీ. జూన్ 9న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడానికి జూన్ 11 వరకు గడువు ఉంటుంది. జూన్ 18న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు.

ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, రాజస్థాన్, అరుణాచల్ ప్రదేశ్, కర్ణాటక, మిజోరాం రాష్ట్రాల్లో మొత్తం 24 రాజ్యసభ స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. వీటితో పాటు మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో ఒక్కో రాజ్యసభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించనున్నారు.

ఇక శాసనమండలి ఎన్నికల విషయానికొస్తే, బీహార్‌లో 9, కర్ణాటకలో 7 స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. అలాగే బీహార్‌లో నితీశ్ కుమార్ రాజీనామాతో ఖాళీ అయిన ఒక ఎమ్మెల్సీ స్థానానికి కూడా ఉప ఎన్నిక జరగనుంది.

# కడుపు మంటతోనే రాష్ట్రంలో వైసీపీ కుట్రలు

- మొదటి పేజి తరువాయి

డ్రామా ఆడారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి కోడికత్తి, గులకరాయి నాటకాలతో ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు అధికారం కోల్పోయాక కూడా వారి బుద్ధి మారలేదు" అని మండిపడ్డారు. ఇటీవల జరిగిన పలు ఘటనలను ప్రస్తావిస్తూ వైసీపీ కుట్రలను ఆయన ఎండగట్టారు. "పరామర్శకు వెళుతూ సొంత కార్యకర్త సింగయ్యను కారు కింద తొక్కి చంపి పొదల్లో పడేశారు. ఇటీవల కడపకు చెందిన ఓ పాస్టర్‌ను పంపి మాపై హత్యాయత్నం డ్రామా ఆడారు. అంతకుముందు పాస్టర్ ప్రవీణ్ మద్యం తాగి ప్రమాదంలో చనిపోతే, దాన్ని కూడా మాకు అంటగట్టాలని చూశారు. సీసీకెమెరాలతో ఈ కుట్రలు బట్టబయలత్తూయ్యాయి. సాక్షాత్తు తిరుమల కొండపై సాక్షి మీడియా ప్రతినిధులే మద్యం బాటిళ్లు పడేసి అపవిత్రం చేసేందుకు ప్రయత్నించారు. కడపలో పెద్ద దస్తగిరిని ఆస్తుల వివాదంలో వైసీపీ వారే హత్య చేసి, టీడీపీపై నెపం మోపజూశారు. చివరికి నంద్యాలలో రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసింది కూడా వైసీపీ కార్యకర్తే. అందుకే ఆ వార్తను సాక్షి పత్రికలో రాయలేదు. కాకినాడలో దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీకి వైసీపీ సన్మానాలు చేసింది. ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్న వారి ఆటలు సాగనీయం" అని చంద్రబాబు హెచ్చరించారు.

### విధ్వంసం నుంచి ప్రజలకు విముక్తి

జూన్ 4వ తేదీ రాష్ట్ర చరిత్రలో విధ్వంసం నుంచి ప్రజలకు విముక్తి కలిగిన రోజుగా నిలిచిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. "గత పాలనలో ప్రజలు బహిరంగంగా నవ్వాలన్నా భయపడే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ భయం పోయింది. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పేదల కోసం పనిచేస్తున్నాం. రూ.10 లక్షల కోట్ల అప్పులున్నా, పెన్షన్లను రూ.1,000 పెంచి రూ.4,000 చేశాం. దివ్యాంగులకు రూ.6,000, ఆరోగ్య పెన్షన్లను రూ.10,000, రూ.15,000కు పెంచాం. 2024 జూలై నుంచి ఇప్పటివరకు రూ.65,887 కోట్లు ఎన్టీఆర్ భరోసా కింద అందించాం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదు," అని చంద్రబాబు వివరించారు. బటన్ నొక్కితే పైశాచిక ఆనందం తప్ప, ప్రజల కష్టాలు తెలియవని, అందుకే ప్రతీ నెలా ఒకటో తేదీన నేరుగా ప్రజల వద్దకే వచ్చి పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు.

### సంక్షేమంతో పాటు ఉపాధి, అభివృద్ధి

సంక్షేమంతో పాటు అభివృద్ధి, సుపరిపాలన అందిస్తూనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "23 నెలల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తాం. కాకినాడ సమీపంలో రూ.80 వేల కోట్లతో గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ, అనకాపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సిటీ, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వస్తున్నాయి. పీఎం సేతు కింద ఏటా 25 వేల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తాం. కేంద్ర సహకారంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పునరుద్ధరించాం. ఎన్నో ఏళ్ల కల అయిన విశాఖ రైల్వే జోన్ కూడా సాకారమైంది" అని ముఖ్యమంత్రి ప్రకటించారు. పోలవరం ఎడమ కాలువను జూలైలోగా పూర్తి చేసి విశాఖకు నీరందిస్తామని హామీ ఇచ్చారు.

### ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "పాఠశాలల్లో సంస్కరణలు తెచ్చి నాణ్యమైన విద్యను అందిస్తాం. ఖరీదైన వైద్యం కోసం అప్పులపాలు కాకుండా 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' తెస్తున్నాం. 'సంజీవని' పేరుతో ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేసి, ప్రివెంటివ్, ప్రిడిక్టివ్, క్యూరేటివ్ విధానంలో రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతాం," అని తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ ద్వారా రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలబెడతామని, శ్రీకాకుళం, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు రీజియన్లను సమానంగా అభివృద్ధి చేస్తామని పునరుద్ఘాటించారు.

### దివ్యాంగుడిని ఆప్యాయంగా పలకరించిన చంద్రబాబు

సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించి, పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకే 'పీ4' (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులుగా నిలుస్తున్న 'బంగారు కుటుంబాల'తో ఆయన మాట్లాడారు. అనంతరం, వేదిక వద్దకు వచ్చిన ఓ దివ్యాంగ అభిమానిని ఆప్యాయంగా పలకరించి, అతని భుజంపై చేయి వేసి ఫొటో దిగారు. అతనికి ప్రభుత్వ సహకారం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పి. నారాయణ, ఎమ్మెల్యే యనమల దివ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పవన్ ను ఎంత అణచివేస్తే అంత పైకిలేస్తాడు

జనసేన పార్టీ ఎమ్మెల్సీ, మెగా బ్రదర్ కొణిదెల నాగబాబు తన తమ్ముడు, జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ఆసక్తికరమైన, భావోద్వేగపూరిత వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ రాజకీయ ప్రయాణాన్ని ఉద్దేశించి ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా నాగబాబు తన అభిప్రాయాన్ని పంచుకుంటూ, "అదృష్టం అందరినీ వరించదు. కొందరు నిరంతరం శ్రమించి, వైఫల్యాలను చవిచూసి, వాటి నుంచే మళ్లీ పైకి లేచి విజయాన్ని సాధిస్తారు. అలాంటి విజయం సాధారణమైనది కాదు... అది ఒక చరిత్ర అవుతుంది. పవన్ కల్యాణ్ కథ అదే" అని పేర్కొన్నారు. "అధికార పక్షం లేదా ప్రత్యర్థులు ఆయన్ను అణచివేయాలని ప్రయత్నించినప్పుడు, అది ఆయనకు అతిపెద్ద విజయంగా మారుతుంది. ప్రస్తుతం జరుగుతున్నది కూడా ఇదే" అని నాగబాబు వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల ద్వారా, రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిళ్లను, సవాళ్లను పవన్ కల్యాణ్ తన విజయానికి సోపానాలుగా మార్చుకుంటారనే విశ్వాసాన్ని నాగబాబు వ్యక్తం చేశారు. తమ్ముడి రాజకీయ ప్రస్థానంపై ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు జనసేన శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. రేపు (జూన్ 2) పవన్ సభకు హైదరాబాదులో అనుమతి నిరాకరణ ఎదురైన నేపథ్యంలో నాగబాబు తాజా పోస్టు ప్రాధాన్యత సంతరించుకుంది.

## వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తే

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైసీపీ దుష్ట రాజకీయాలకు పాల్పడుతోందని ఆంధ్రప్రదేశ్ రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించి, శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు ఆ పార్టీ నేతలు కుట్రలు పన్నుతున్నారని, కూటమి కార్యకర్తలు వైసీపీ ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం ఉమ్మడి కర్నూలు జిల్లా ముదిగేడులో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నంద్యాలలో వైఎస్సార్ విగ్రహంపై దాడి చేసింది వైసీపీ కార్యకర్త జంబులయ్యేనని మంత్రి స్పష్టం చేశారు. తాము వైసీపీ మద్దతుదారులమంటూ అతని భార్య వీడియో విడుదల చేసిందని, స్థానిక వైసీపీ కార్పొరేటర్ శేషయ్యే తమకు ఉద్యోగం ఇప్పించారని ఆమె స్వయంగా అంగీకరించిందని తెలిపారు. వాస్తవాలు ఇలా ఉంటే, ఈ కుట్రలో తెలుగుదేశం పార్టీని ఇరికించేందుకు వైసీపీ ప్రయత్నించిందని ఆయన మండిపడ్డారు. 1995లో చంద్రబాబు సీఎం అయినప్పటి నుంచే ఫ్యాక్షనిజంపై ఉక్కుపాదం మోపారని ఆయన గుర్తుచేశారు. గత ఎన్నికల్లో 151 సీట్ల నుంచి కేవలం 11 సీట్లకు పడిపోయిన ఆ గొడ్డలి పార్టీ నాయకులకు తమ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఎండగట్టారు.

## పవన్ కల్యాణ్ తెలంగాణలో సభ పెట్టుకోవచ్చు

- మొదటి పేజి తరువాయి

వైషమ్యాలు రెచ్చగొడుతోందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలంగాణలో సభలు నిర్వహించుకోవడానికి ఎలాంటి అభ్యంతరం లేదని, ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా సభలు పెట్టుకునే హక్కు అందరికీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అయితే సభల పేరుతో తెలంగాణను కించపరిచేలా మాట్లాడితే మాత్రం తాము చూస్తూ ఊరుకునేది లేదని ఆయన తేల్చిచెప్పారు.

నిన్న మొన్నటి వరకు వైసీపీ అధినేత జగన్ తో కలిసి కేసీఆర్ చెట్టాపట్టాలు వేసుకుని తిరిగిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. నాడు ఏపీ ఎన్నికల్లో జగన్ వ్యతిరేకులను ఓడించడానికి కేసీఆర్ అన్ని విధాలుగా తెరవెనుక సహాయం చేశారని, అలాంటి వ్యక్తులు ఇప్పుడు తెలంగాణ ఆత్మగౌరవం అంటూ నీతులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎండగట్టారు.

రాబోయే ఎన్నికల్లో గెలిచి తెలంగాణలో అధికారంలోకి వచ్చేది ముమ్మాటికీ తమ కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత పాలకుల కంటే తమ ప్రభుత్వమే ప్రజా సంక్షేమంలో ముందుంటుందని జోస్యం చెప్పారు.

పవన్ కల్యాణ్ హైదరాబాద్ సభను వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్ నేతలకు ఆయన కొన్ని సూటి ప్రశ్నలు సంధించారు. గతంలో ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేయలేదా అని ప్రశ్నించిన యెన్నెం.. స్వయంగా కేసీఆర్ తన కుమారుడికి ఎన్టీఆర్ పై ఉన్న అభిమానంతోనే కేటీఆర్ అని పేరు పెట్టుకున్న విషయాన్ని గుర్తుచేశారు. అలాంటి నేపథ్యం ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టేలా దిగజారుడు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌తో ఏపీ మంత్రి నారా లోకేష్ భేటీ

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముంబైలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన సోమవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో సమావేశమయ్యారు. ముంబైలోని వర్షా బంగ్లాలో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫడ్నవీస్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. లోకేష్ ఆయనకు తిరుమల శ్రీవారి ప్రతిమ, మంగళగిరి శాలువా బహూకరించగా, ఫడ్నవీస్ గణేశుడి విగ్రహాన్ని అందజేశారు. ఇరు రాష్ట్రాల మధ్య ద్వైపాక్షిక అంశాలు, ఏపీలో పెట్టుబడులు, వ్యాపార అనుకూల విధానాలు, విద్యా సంస్కరణలపై వారు చర్చించుకున్నారు. లోకేష్ తన ముంబై పర్యటనలో, ఎయిర్‌ట్రంక్ సీఈఓ రాబిన్ ఖుదాతో లోకేష్ సమావేశమై విశాఖపట్నం ప్రాధాన్యతను వివరించారు. వైజాగ్‌ను ఐటీ, ఏఐ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని, ఇప్పటికే గూగుల్, రిలయన్స్ వంటి సంస్థలు ఏఐ డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. విశాఖలో కొత్త క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని ఎయిర్‌ట్రంక్‌ను లోకేష్ ప్రత్యేకంగా కోరారు.

లోకేష్ ప్రజెంటేషన్, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై ఎయిర్‌ట్రంక్ సీఈఓ సానుకూలంగా స్పందించారు. విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు అవకాశాలను తీవ్రంగా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీ ఐటీ రంగంలోకి పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా లోకేష్ ఈ పర్యటనలు చేపడుతున్నారు.

# తమిళనాడులో పోరు ఇక డీఎంకే, టీవీకే మధ్యే

తమిళనాడులో రాజకీయ పోరు ఇకపై టీవీకే, డీఎంకే మధ్య మాత్రమేనని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్ అన్నారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత సోమవారం తొలిసారిగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో కుటుంబ రాజకీయాలకు ప్రజలు చరమగీతం పాడారని ఆయన వ్యాఖ్యానించారు.

తన పాలన ప్రజలందరి కోసం ఉంటుందని, రాష్ట్ర హక్కులు, లౌకికవాదం విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడబోమని హామీ ఇచ్చారు. "రాజకీయంగా చెబుతున్నా, ఇప్పుడు పోటీ కేవలం రెండు పార్టీల మధ్యే. ఒకటి డీఎంకే, మరొకటి టీవీకే. మధ్యలో ఇంకెవరికీ పాత్ర లేదు" అని ఆయన తేల్చిచెప్పారు. తమ పార్టీపై వస్తున్న హార్స్ ట్రేడింగ్ ఆరోపణలను ఖండించిన విజయ్, అధికారం కోల్పోయిన డీఎంకే, అన్నాడీఎంకేలే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు.

"ఇన్నేళ్లుగా మిమ్మల్ని మోసం చేస్తున్న వారిని కాదని, మీ కోసం పనిచేయడానికి వచ్చిన మీ విజయ్‌ను, మీ అన్నను, మీ తమ్ముడిని ముఖ్యమంత్రిగా కాదు, మీ మొదటి సేవకుడిగా ఎన్నుకున్నారు" అని అన్నారు. తాను అధికారంలోకి వచ్చి కొద్ది వారాలే అయినా, ఆరు నెలలు మౌనంగా ఉంటామని చెప్పిన వాళ్లు ఆరు రోజులు కూడా ఆగలేకపోయారని విమర్శించారు. చివరగా, తాను సూట్ ధరించడంపై వస్తున్న విమర్శలపై స్పందిస్తూ, సూట్ ఎందుకు వేసుకోకూడదని ప్రశ్నించారు.

## పారదర్శకతే లక్ష్యం.. టీజీపీఎస్సీలో కీలక సంస్కరణలు

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీ ఎస్సీ) నిర్వహించే అన్ని నియామక పరీక్షలను ఇకపై కంప్యూటర్ ఆధారిత విధానంలోనే (సీబీటీ) నిర్వహిస్తామని చైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. ఈ విధానం ద్వారా నియామక ప్రక్రియలో మరింత భద్రత, పారదర్శకత సాధ్యమవుతుందని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "ప్రస్తుత పరిస్థితుల్లో నియామక పరీక్షల నిర్వహణకు కంప్యూటర్ ఆధారిత విధానమే అత్యుత్తమ మార్గం. సంప్రదాయ ఓఎంఆర్ విధానంతో పోలిస్తే ఇది ఎంతో సురక్షితమైనది. పరీక్షకు గంట ముందు కూడా ప్రశ్నపత్రాన్ని సిద్ధం చేసే వెసులుబాటు ఉంటుంది" అని వివరించారు. కమిషన్‌లో అనేక సంస్కరణలు ప్రవేశపెడుతున్నామని, అభ్యర్థుల్లో విశ్వాసం నింపేందుకు సాంకేతికతను వాడుకుంటున్నామని తెలిపారు.

అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలివ్వడం సాధ్యం కాదని, అందుకే పోటీ పరీక్షల్లో కొందరికి నిరాశ తప్పదని ఆయన అన్నారు. కమిషన్‌పై వచ్చే నిరాధార విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. పారదర్శకతను పెంచే ఉద్దేశంతో ఇకపై ప్రతి రెండు, మూడు నెలలకు ఒకసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిస్తామని ప్రకటించారు.

## పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ... తీవ్రంగా స్పందించిన జనసేన పార్టీ

- మొదటి పేజి తరువాయి

జనసేన పార్టీ తీవ్రంగా స్పందించింది. ప్రభుత్వ చర్య పూర్తిగా అర్థరహితమని, రాజకీయ దురుద్దేశంతోనే తమ కార్యక్రమాన్ని అడ్డుకున్నారని పార్టీ వర్గాలు ఆరోపించాయి.

వివరాల్లోకి వెళితే, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ – జనసేన సాధక్ సమ్మేళనం' పేరిట ఓ ఇండోర్ కార్యక్రమం నిర్వహించాలని జనసేన పార్టీ నిర్ణయించింది. సుమారు 2000 మంది పార్టీ క్రియాశీలక కార్యకర్తలతో గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ హాల్‌లో ఈ సమావేశం తలపెట్టారు. రాష్ట్ర అభివృద్ధిలో జనసేన పాత్ర, భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతం వంటి అంశాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

అయితే, పార్కింగ్ సమస్యను కారణంగా చూపుతూ ప్రభుత్వం ఈ సభకు అనుమతి నిరాకరించింది. ఈ నిర్ణయాన్ని జనసేన తీవ్రంగా తప్పుబట్టింది. నిత్యం ఎన్నో సాంస్కృతిక, రాజకీయ, కార్పొరేట్ సమావేశాలు జరిగే సంధ్య కన్వెన్షన్‌లో, కేవలం తమ కార్యక్రమానికే పార్కింగ్ సమస్యను కారణంగా చూపడం సహేతుకం కాదని పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు.

ఇటీవల ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యల వివాదం ముగిసిపోయిన అధ్యాయమని, ఆయనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారని జనసేన గుర్తుచేసింది. ఈ అంశంపై ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు ఉండబోవని స్వయంగా పవన్ కల్యాణ్ స్పష్టం చేశారని వెల్లడించింది. అయినప్పటికీ, ఆ వ్యవహారాన్ని సాకుగా చూపి సభను అడ్డుకోవడం సరికాదని పార్టీ వర్గాలు అభిప్రాయపడ్డాయి.

## చెట్టు నుంచి దింపిన తాజా కల్లు రుచి చూసిన చంద్రబాబు...

- మొదటి పేజి తరువాయి

కల్లు తీసే విధానాన్ని ఆసక్తిగా పరిశీలించారు. గీత కార్మికులు అప్పుడే తీసిన తాజా తాటి కల్లును రుచి చూశారు. ఈ పర్యటనకు సంబంధించిన వివరాలను, ఫొటోలను ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. పేద ప్రజల సంక్షేమమే తన ప్రభుత్వ లక్ష్యమని ఆయన మరోసారి స్పష్టం చేశారు.

# యూనిడో 'జెండర్ ఈక్వాలిటీ మొబిలైజేషన్' అవార్డు అందుకున్న కమిషనర్ మయూర్ అశోక్..

గుంటూరు, పెన్ పవర్, జూన్, 01, గుంటూరు నగరపాలక సంస్థ అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవాన్ని దక్కించుకుంది. ఐక్యరాజ్యసమితికి చెందిన యునిడో (యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్) ప్రతిష్టాత్మక "జెండర్ ఈక్వాలిటీ మొబిలైజేషన్" అవార్డును గుంటూరు నగరానికి ప్రకటించింది. సోమవారం విజయవాడలోని లెమన్ ట్రీ ప్రీమియర్ హోటల్‌లో జరిగిన 'సస్టైనబుల్ సిటీస్ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ పైలట్ ( ఎస్ సి – ఐ ఏ పి )' ప్రాజెక్ట్ వర్క్‌షాప్‌లో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ ఈ అంతర్జాతీయ అవార్డును జిఎంసి మహిళా కార్మికులతో కలిసి కేంద్ర స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టర్ సురభి మాలిక్ చేతుల మీదుగా అందుకున్నారు. మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణను అనుసంధానిస్తూ గుంటూరు నగరపాలక సంస్థ అమలు చేసిన వినూత్న విధానాలకుగాను ఈ అంతర్జాతీయ గుర్తింపు లభించింది. మహిళా సాధికారతలో భాగంగా పారిశుధ్య నిర్వహణలో మహిళలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయడంతో పాటు, కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మహిళా కార్మికులే డ్రైవర్లుగా ఎలక్ట్రికల్ ఆటోల ద్వారా చెత్త సేకరించే విధానాన్ని ప్రవేశపెట్టారు. సామాజిక ఉన్నతి, జీరో ఉద్గారాల సేకరణతో కూడిన ఈ విశిష్టమైన కలయికతో జిఎంసి చేపట్టిన పద్ధతులు అంతర్జాతీయ ప్రతినిధులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పర్యావరణ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు 'గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ఫెసిలిటీ' 2016లో భారతదేశంలో ఈ 'సస్టైనబుల్ సిటీస్ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ పైలట్' ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. దేశవ్యాప్తంగా కేవలం ఐదు నగరాలను మాత్రమే



ఈ ప్రాజెక్ట్ కోసం ఎంపిక చేయగా, అందులో భోపాల్, జైపూర్, మైసూర్ నగరాలతో పాటు ఆంధ్రప్రదేశ్ నుండి గుంటూరు, విజయవాడ నగరాలకు మాత్రమే చోటు దక్కించుకున్నాయి. అంతర్జాతీయ అవార్డు రావడం పట్ల గుంటూరు నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని గుంటూరు నగర ప్రజారోగ్య విభాగానికి చెందిన కార్మికులకు, ముఖ్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న మహిళా కార్మికులకే అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు. అంతర్జాతీయ స్థాయిలో దక్కిన ఈ గౌరవం నగర పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ పట్ల గుంటూరు నగరపాలక సంస్థకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో గుంటూరును మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. డా.లక్ష్మీశ....





విజయవాడ, పెన్ పవర్, జూన్, 01, రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సామాజిక ఆర్థిక భద్రత, జిల్లా కలెక్టర్ ఆత్మీయ పలకరింపులతో లబ్దిదారుల కళ్లలో ఆనందాన్ని నింపాయి. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతి నెలా ఒకటో తేదీనే అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారుల జీవితాల్లో ఆర్థిక భరోసాను కల్పిస్తున్నాయి. సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం తెల్లవారుజామున జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సిబ్బందితో కలసి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్–2 పరిధిలోని మారుతీనగర్ 26వ స్వర్ణ వార్డులో లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేశారు. గుడిసేవ సుబ్బారావు, వసంతాల శ్రీనివాసరావు, బత్తుల కృష్ణారావులకు వృద్ధాప్య పెన్షన్లు, కోమటి నాగమణికి వితంతు పెన్షన్, బి. బాల మణికంఠ సాయి శ్రీనివాసుకు విభిన్న ప్రతిభావంతుల పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కొంత సమయం వారితో గడిపి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో మనరాష్ట్ర దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. సామాజిక భద్రతా పెన్షన్ల ద్వారా వృద్ధులు, వితంతువులు, విభిన్న ప్రతిభావంతులు, డప్పుకళాకారులు మత్స్యకారులు, ట్రాన్స్‌జెండర్లతో పాటు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక అండగా కల్పించడం జరిగిందన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ వేకువజామునే స్వర్ణ వార్డు సిబ్బంది లబ్దిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి తలుపు తట్టి మరి పెన్షన్లు అందించడంతో వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. జిల్లాలో మొత్తం 2,25,887 మంది లబ్ధిదారులకు 99 కోట్లు 1 లక్ష 45 వేల 500 రూపాయల పెన్షన్ల రూపంలో పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు పరిధిలో ఇంటి వద్దకే పెన్షన్లు అందించడం వల్ల లబ్ధిదారులు సౌకర్యవంతమైన సేవలు పొందుతున్నారన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషిచేస్తున్నారని ఎక్కడా ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దే పెన్షన్ మొత్తాన్ని అందించినట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏపీడీ ఏ.ఎన్.వి. నాంచారరావు, వీఎంసి జోనల్ కమిషనర్ కె. ప్రభుదాస్, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడిగా కోలపల్లి రజని నియామకం

గూడూరు, పెన్ పవర్, ప్రతినిధి జూన్ 1 భారతీయ జనతా పార్టీ (బీజేపీ) గూడూరు మండల పార్టీ అధ్యక్షుడిగా రాయవరం స్థానిక బీజేపీ నాయకుడు కోలపల్లి రజిని నియమితులయ్యారు. బీజేపీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక చేతుల మీద నియామక పత్రాన్ని అందుకున్నారు. జిల్లా నాయకత్వం ఆదేశాల మేరకు ఈ నియామకాన్ని ప్రకటించారు. పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అయన పేర్కొన్నారు. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని అన్నారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చెప్పారు. నియామక పత్రం అందుకున్న అనంతరం పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు పూలమాలలు వేసి సన్మానించారు. మండలంలో పార్టీ కార్యక్రమాలను



మరింత విస్తృతంగా నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వ పాలన--ఎమ్మెల్యే ఆనందబాబు





భట్టిప్రోలు, పెన్ పవర్ (జూన్, 01) రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కొరకు అభివృద్ధి,సంక్షేమాన్ని రెండు కళ్ళుగా పాలన చేస్తున్నదని మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. సోమవారం భట్టిప్రోలు మండలం చింతమోటు గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనంద బాబు పాల్గొన్నారు. చింతమోటు గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేసిన అనంతరం వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదలు, వృద్ధులు,మహిళలు, దివ్యాంగులు మరియు బలహీన వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారుల జీవితాల్లో ఆర్థిక భద్రతను కల్పిస్తూ వారికి అండగా నిలుస్తోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుస్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేమూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్య శ్రీనివాసరావు, వాకా శేషుబాబు,వేములపల్లి జగన్నాథరావు,స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు,అధికారులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పెన్ పవర్ సెంట్రల్ ఆంధ్ర

కృష్ణా జిల్లా | ఎన్.టి.ఆర్. జిల్లా | గుంటూరు జిల్లా | పల్నాడు జిల్లా | బాపట్ల జిల్లా

# ప్రజల నుండి అందే అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలి... అదనపు కమిషనర్ జి.సాంబశివరావు..

గుంటూరు, పెన్ పవర్, జూన్, 01, సోమవారం నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశాల మేరకు జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో అదనపు కమిషనర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ, పిజిఆర్ఎస్ కు అందే ఫిర్యాదుల్లో ఎక్కువగా పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి సరఫరా మరియు వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించినవే వస్తున్నాయని, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే, ఆ విషయాన్ని దరఖాస్తుదారునికి వివరించి, ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 64 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 19,



ఇంజినీరింగ్ విభాగం 29, రెవెన్యూ విభాగం 6, ప్రజారోగ్య విభాగం 6, ఉపాసెల్ విభాగం 2, అకౌంట్స్ విభాగానికి సంబందించి 2 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, డిసిపి సూరజ్ కుమార్, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

# ఇస్లామిక్ సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు

గుంటూరు, పెన్ పవర్, జూన్, 01, గుంటూరు హౌసింగ్ బోర్డ్ కాలనీలోని మస్జిద్–ఏ–ఖుబా నందు ఇస్లామిక్ సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. గత 40 రోజుల నుంచి జరుగుతున్న ఈ సమ్మర్ క్యాంప్ లో దాదాపు అరవై మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సమ్మర్ క్యాంప్ నందు అరబిక్, ఉర్దూ తో పాటు అవసరమైన విద్యార్థులకు మ్యాథ్స్ కూడా నేర్పించడం జరిగింది. ఈ సమ్మర్ క్యాంపు ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజీ నిపుణులు డాక్టర్ షేక్ నాగూరు భాష, ప్రముఖ క్రికెటర్ అబ్దుల్ రషీద్, గుంటూరు డివిజన్ ఫైర్ సేఫ్టీ ఆఫీసర్ షేక్ జిలాని మరియు గుంటూరు 28వ డివిజన్ టిడిపి ఇన్చార్జ్ ఏ. అప్పారావు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులకు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడిందని కొనియాడారు. ఉర్దూ నేర్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ అకాడమీ వారు అందించిన "ఆవో ఉర్దూ సీఖే" పుస్తకం ఎంతగానో తోడ్పడిందని అన్నారు. అనంతరం సమ్మర్ క్యాంపు నందు ప్రతిభ చూపించిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగినది. ముఖ్య అతిథులకు మసీదు కమిటీ వారు తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాలం చెల్లిన శీతల పానీయాల విక్రయం

## ఫిర్యాదుతో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ
## దుకాణంలో మరిన్ని గడువు ముగిసిన బాటిళ్ళు గుర్తింపు

బెల్లంకొండ జూన్ 1 పెన్ పవర్, మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కూల్ డ్రింక్స్ దుకాణంలో కాలం చెల్లిన శీతల పానీయాలు విక్రయిస్తున్నారన్న ఫిర్యాదుతో ఆహార భద్రత శాఖ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో మరికొన్ని గడువు ముగిసిన సీతాల పానీయాల బాటిలళ్ళు గుర్తించినట్లు ఆహార భద్రతాధికారి తెలిపారు. మండల కేంద్రానికి చెందిన కొండవీటి షేక్ హాఫీస్ ఈనెల 28న సదరు దుకాణంలో శీతల పానీయాల డబ్బాలు కొనుగోలు చేశాడు. వాటిని ఇంటికి తీసుకెళ్లి చిన్నారులకు తాగించగా కొద్దిసేపటికే వారికి వాంతులు అవ్వడంతో స్థానిక వైద్యుడికి సంప్రదించినట్లు తెలిపాడు. అనంతరం డబ్బాలపై ముద్రించిన గడువు తేదీలను పరిశీలించగా నాలుగు నెలల క్రితమే వాటి గడువు ముగిసినట్లు గుర్తించినట్లు పేర్కొన్నాడు. ఈ విషయమై దుకాణ యజమానిని ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వకుండా దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపించాడు దీంతో ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు






తెలిపాడు ఫిర్యాదు మేరకు దుకాణాన్ని తనిఖీ చేసిన అధికారులు గడువు ముగిసిన పానీయాలను గుర్తించి నమూనాలు సేకరించారు దుకాణ యజమానిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపడుతున్నట్లు ఆహార భద్రత అధికారి వెల్లడించారు.

# రైతులకు 50% రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు

చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, జూన్ 1: ఎడ్లపాడు : మండలంలోని రైతులకు పచ్చిరొట్ట పంటల సాగును ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రభుత్వం 50 శాతం రాయితీపై జీలుగ, జనుము, పిల్లి పెసర విత్తనాలను రైతు సేవా కేంద్రాల ద్వారా అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి ఏ. హరిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కిలో జీలుగ విత్తనం రూ.80, జనుము రూ.77, పిల్లి పెసర రూ.98కే రైతులకు అందజేస్తున్నట్లు చెప్పారు. ఎకరాకు 10 కిలోల జీలుగ లేదా జనుము విత్తనాలు, 8 కిలోల పిల్లి పెసర విత్తనాలు చొప్పున పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, రైతులు ఈ అవకాశాన్ని




సద్వినియోగం చేసుకుని పచ్చిరొట్ట పంటల సాగు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

# కూటమి పాలనలో నిత్యం సంక్షేమ పండగే: ప్రత్తిపాటి

**సామాజిక పింఛన్ల పంపిణీలో చంద్రబాబు దేశానికే మార్గదర్శిగా నిలిచారు.**
**చంద్రబాబు పాలన, పనితీరు చూసి జగన్ సిగ్గుపడాలి.**
**జగన్ దుర్మార్గపు, విధ్వంస పాలనను ప్రజలు ఇప్పటికీ ఛీకొడుతున్నారు**
**డీఎస్సీలో అక్రమాలు జరిగినట్టు జగన్ కు కలొచ్చిందా? ఆత్మలు చెప్పాయా?**
**ఎన్డీయే ప్రభుత్వం 15 ఏళ్లు అధికారంలో ఉంటే రాష్ట్రంలో ఆర్థిక అసమానతలే ఉండవు**
**పేదల సేవలో పాల్గొని లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు అందించిన ప్రత్తిపాటి**
**రూ.30 లక్షలతో నిర్మించనున్న బధిర పాఠశాలకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి**





చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, జూన్ 1: చిలకలూరిపేట : 1వ తేదీ వచ్చిందంటే రాష్ట్రంలో పండగ వాతావరణం, కోలాహాలం కనిపిస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు పేదలకు అండగా నిలుస్తున్న తీరు. సామాజిక పింఛన్ల పంపిణీ చూసి జగన్ సిగ్గుపడాలని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. సోమవారం ఆయన పట్టణంలోని 25, 26 వార్డులతో పాటు. చిలకలూరిపేట మండలం గొట్టిపాడు, నాదెండ్ల మండలం గణపవరం, అప్పాపురంలో సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వ పథకాలు, అధికార యంత్రాంగం పనితరుపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. పింఛన్ల పంపిణీ అనంతరం గణపవరం బీసీకాలనీలో రూ.30 లక్షలతో నిర్మించనున్న బధిర పాఠశాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం అప్పాపురంలో చౌక ధరల దుకాణాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి, చివరిగా చిలకలూరిపేట మండలం గొట్టిపాడులో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును స్థానికనాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

ఈర్ష్యాద్వేషాలు, దురాలోచనలు వీడితేనే జగన్ కు రాజకీయ భవిష్యత్

చంద్రబాబు ప్రభుత్వం ప్రతినెలా పింఛన్లకే రూ.2,728 కోట్లు ఖర్చుచేస్తోందని, 62.76 లక్షల మందికి సామాజిక పింఛన్లు అందిస్తోందని ప్రత్తిపాటి చెప్పారు. చంద్రబాబు పనితీరు, పాలనను చూసి రోజురోజుకీ జగన్ లో అసూయాద్వేషాలు పెరిగిపోతున్నాయని, తాను తప్ప మరెవరూ ముఖ్యమంత్రిగా ఉండకూడదన్న దురాలోచన వీడితేనే ఆయనకు రాజకీయ భవిష్యత్ ఉంటుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. పింఛన్లు తొలగించారని కావాలనే జగన్ దుష్ప్రచారం చేస్తున్నాడని, ప్రభుత్వం అర్హులెవరికీ పింఛన్లు నిలిపివేయలేదన్నారు. డీఎస్సీపై జగన్ దుష్ప్రచారం క్షమించరాని తప్పిదమన్నారు. ఏదో ఒకరకంగా రాష్ట్రంలో అలజడి, అశాంతి రేపాలన్న లక్ష్యంతోనే జగన్..వైసీపీ పనిచేస్తున్నాయన్నారు. ఐదేళ్లు జగన్ సాగించిన విధ్వంస, అరాచక పాలన తలుచుకుంటే ప్రజలు ఇప్పటికీ భయపడుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. అధికారం కోల్పోయినా జగన్.. వైసీపీనేతల తీరు మారలేదని, తనకు ఓట్లేసిన 39 శాతం ప్రజలు కూడా ఛీకొట్టేలా ఆయన వ్యవహారశైలి ఉందని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్ ఇదే వైఖరతో ఉంటే వచ్చే ఎన్నికల్లో పులివెందులలో కూడా గెలవలేడన్నారు.

చంద్రబాబు, రాష్ట్రాభివృద్ధికి బలమైన పునాది వేస్తున్నారు.

చంద్రబాబు విశ్వసనీయత, అనుభవం వల్లే రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయన్నారు. రాష్ట్రాభివృద్ధికోసం ముఖ్యమంత్రి బలమైన పునాది వేస్తున్నారని, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం త్వరలోనే అమలు చేయనుందన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలుచేయాలన్న లోకేశ్ నిర్ణయంపై జాతీయరాజయకీయాల్లో చర్చ మొదలైందని, కేంద్రం త్వరలోనే మహిళా రిజర్వేషన్, జమిలీ ఎన్నికల బిల్లుల ఆమోదానికి మార్గాన్ని సుగమం చేయబోతోందని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్ర యువత ప్రభుత్వ రాయితీలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని, తమకాళ్లపై తాము నిలబడే ఆలోచన చేయాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ పెంట్యాల శేషయ్య, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నేతలు షేక్ మస్తాన్ వలి, కొత్త కోటేశ్వరరావు, బేరింగ్ మౌలాలి, ఈవూరి బ్రహ్మానందం, మురకొండ మల్లిబాబు, అమరా రమాదేవి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నజీరునిస్సా బేగం, టీడీపీ నాయకులు మాధవ్ సింగ్, అనితా, పూర్ణ, బాలాజీ, బండారు రాఘవ, లక్ష్మి, తాళ్లూరి సాంబశివరావు, నాగభైరు ఆంజనేయులు, నాగభైరు శివరాం, దండ శ్రీనివాసరావు, మువ్వా శివ, గాలి బుచ్చయ్య, షేక్ హుస్సేన్, కిషోర్, అప్పాపురం నాయకులు నెల్లూరి హరిబాబు, నాయుడు జగదీశ్, నాయుడు అయోధ్య, గొట్టిపాటి రామారావు, షేక్ మస్తాన్ వలి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు కొండంత అండ టీడీపీ : ప్రత్తిపాటి

**ప్రమాదంలో మరణించిన కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కు**
**అందించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, గుంటూరు సహకార సొసైటీ ఛైర్మన్ హరిబాబునాయుడు**

చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 1: చిలకలూరిపేట : తెలుగుదేశం కార్యకర్తలు, వారి కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ కొండంత అండగా నిలుస్తుందని, ఎవరికీ ఏ కష్టం రాకుండా చూసుకుంటుందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన తన నివాసంలో, గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్ వడ్రాణం హరిబాబునాయుడు చేతులమీదుగా గతేడాది రోడ్డు ప్రమాదంలో మరణించిన టీడీపీ కార్యకర్త కొనదాని వంశీకృష్ణ కుటుంబసభ్యులకు పార్టీ సంక్షేమ విభాగం అందచేసిన రూ.5 లక్షల ప్రమాదబీమా నగదు చెక్కును అందచేశారు. వంశీకృష్ణ కుటుంబసభ్యులతో మాట్లాడిన ప్రత్తిపాటి, ఎప్పుడు ఏ కష్టం వచ్చినా తనను కలవాలని, పార్టీబలోపేతం కోసం వంశీకృష్ణ ఎంతో కృషి చేశాడన్నారు. గతేడాది వినాయకచవితి నిమజ్జనోత్సవం ఊరేగింపులో జరిగిన రోడ్డు ప్రమాదంలో వంశీకృష్ణ మరణించాడని తెలిసి ఆనాడు తానెంతో బాధపడ్డానని ప్రత్తిపాటి చెప్పారు. వంశీకృష్ణ తల్లిదండ్రులు కూడా పార్టీకి మంచి విధేయులన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు కొత్త కోటేశ్వరరావు, కంచర్ల కరుణ, బొల్లయ్య, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనాలు ఢీ ... ప్రమాద సంఘటనలో ఒకరు మృతి ఇద్దరికీ తీవ్ర గాయాలు





పెళ్లకూరు, పెన్ పవర్,జూన్ 1 తిరుపతి 71వ జాతీయ రహదారిపై ప్రయాణం దిన గండం నూరేళ్లు ఆయుష్షుగా మారింది. ఎప్పుడు.. ఎలా.. ఏటు వైపు నుండి ప్రమాదం సంభవిస్తుందో వాహనదారులకు తెలియని పరిస్థితి. నాయుడుపేట నుండి తిరుపతి వెళ్లే లోపు ఏదో ఓ ప్రమాదంలో వాహనదారుల బలవుతున్నారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, రాంగ్ రూట్ ప్రయాణం ప్రమాదాలకు కారణాలుగా ఉన్నాయి. ఈ క్రమంలోని సోమవారం ఉదయం పెళ్లకూరు మండల పరిధిలోని చవటకండిగా గ్రామ సమీపంలో 71వ జాతీయ రహదారిపై జుపిటర్ స్కూటీ వాహనం, పల్సర్ బైక్ ఎదురు ఎదురుగా ఢీకొన్న ప్రమాద సంఘటనలో ఓ యువకుడు ప్రమాద స్థలంలోనే ప్రాణాలు విడిచాడు. మరో యువకుడు, మహిళ తీవ్ర గాయాలకు గురైన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు చూస్తే కోట మండలం, గూడలి గ్రామానికి చెందిన గుంటక. వెంకటేష్(45) భార్య గౌరమ్మ(37) ఇద్దరు వారి స్వగ్రామం నుండి తిరుపతికి వెళుతున్నారు. చౌట కండ్రిగ గ్రామం వద్ద స్కూటీ లో ప్రయాణిస్తున్న సమయంలో తొట్టెంబేడు మండలం, లింగమ నాయుడు పల్లి గ్రామానికి చెందిన హరి పల్సర్ బైక్ రాంగ్ రూట్లో ప్రయాణించి జుపిటర్ స్కూటీ వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో గుంటక వెంకటేష్ ఘటన స్థలంలోని మృతి చెందాడు. భార్య గౌరమ్మ, లింగమ నాయుడు పల్లి గ్రామానికి చెందిన హరి ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో హైవే పోలీస్ మొబైల్ డ్యూటీలో ఉన్న ఎస్.కె రఫీ చికిత్స నిమిత్తం నాయుడుపేటకు తరలించారు. అక్కడ వారి పరిస్థితిని చూసి మెరుగైన వైద్యం కోసం కాళహస్తి లోని ఎం జీ ఎం ప్రైవేటు వైద్యశాలకు తరలించడం జరిగింది. మృతి చెందిన వెంకటేష్ ను శవ పంచనామా నిమిత్తం నాయుడుపేట సి హెచ్ సి కి తరలించారు. ఈ ప్రమాద సంఘటనపై పెళ్లకూరు ఎస్సై ఆదిలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. తిరుపతి జాతీయ రహదారి 6 లైన్లుగా విస్తరించి ఉన్నా తరచూ జరుగుతున్న ప్రమాదాలను ఏ శాఖ అధికారులు కట్టడి చేయలేకపోతున్నారు.

# లింగంగుంట్లలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి: ఆరుగురి అరెస్ట్




చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, జూన్ 1: లింగంగుంట్ల : గ్రామ పరిధిలోని లింగంగుంట్ల చెరువు రోడ్డులో కోత ముక్క పేకాటాడుతున్న ఆరుగురు వ్యక్తులను రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ తన సిబ్బందితో కలిసి దాడి చేసి పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ. 7,300 నగదు, 52 పేకముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జి. అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉప్పరపాలెం శివారులో జూదరుల అరెస్ట్ ఆరుగురు పట్టివేత..

**రూ.3,200 స్వాధీనం అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి: ఎస్సై శివరామకృష్ణ.**



చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, జూన్ 1: ఎడ్లపాడు :మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామ శివారులో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న జూదం తావులపై సోమవారం పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో జూదం ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... ఉప్పరపాలెం గ్రామ శివారు ప్రాంతంలో కొందరు వ్యక్తులు చేరి జూదం ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఎడ్లపాడు పోలీసులు సదురు ప్రాంతంపై నిఘా పెట్టారు. పక్కా ప్రణాళికతో దాడి చేసి,జూదమాడుతున్న ఆరుగురిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి జూదానికిఉపయోగిస్తున్న రూ. 3,200/- నగదును, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఎడ్లపాడు ఎస్సై శివరామకృష్ణ మాట్లాడుతూ... ప్రజలు ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా సహించేది లేదని,అసాంఘిక పనులకు దూరంగా ఉండాలనిహెచ్చరించారు. మండల పరిధిలో ఎక్కడైనా జూదం, బెట్టింగులు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత రహస్యంగా ఉంచుతామని ఎస్సై స్పష్టం చేశారు.

# వాగులు, చెరువులే గ్రామాల ప్రధాన నీటి వనరులు : ప్రత్తిపాటి

**నీటి వనరుల్ని సంరక్షించుకోకుంటే కష్టాలు తప్పవు**
**కుప్పగంజి వాగు ఆధునీకరణ పనులు పరిశీలించిన ప్రత్తిపాటి**



చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, జూన్ 1: చిలకలూరిపేట : వాగులు, చెరువులు, నీటి కుంటలే గ్రామీణులకు ప్రధాన నీటివనరులని, వాటిని సంరక్షించుకోకుండా గాలికి వదిలేస్తే కష్టాలు తప్పవని, నీటి సమస్యతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. సోమవారం సాయంత్రం ఆయన మానుకొండవారిపాలెం చిలకలూరిపేట మధ్య జరుగుతున్న కుప్పగంజి వాగు ఆధునీకరణ పనుల్ని పార్టీ నాయకులు, అదికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి అధికారులకు పలు సూచనలు చేశారు.

నిర్ణీత గడువులోగా పనులు పూర్తికావాలి..

ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉన్నా కూడా, సాగునీటికి సమస్య ఉండకూడదనే ప్రభుత్వం వాగు ఆధునీకరణకు నిదులు మంజూరు చేసిందన్నారు. డ్రైనేజ్ బోర్డు నిధులు రూ.1 కోటితో చేపట్టిన పనులు మొత్తం నిర్ణీత గడువులోగా పూర్తికావాలని ప్రత్తిపాటి గుత్తేదారు సంస్థ ప్రతినిధుల్ని ఆదేశించారు. ప్యాకేజీల వారీగా జరుగుతున్న పనుల్లో పురోగతి లేదని, అధికారులు పర్యవేక్షణ చేయాలని, పనుల్లో వేగంపెంచాలని ప్రత్తిపాటి ఆదేశించారు. ఎంత వరద వచ్చినా ప్రవాహానికి అడ్డంకి లేకుండా పూడిక, కంపచెట్లు, తూటికాడ, గుర్రపు డెక్క వంటివి ఏవీ లేకుండా చూడాలన్నారు. వాగు కట్టలు బలంగా, పటిష్టంగా నిర్మించాలన్నారు. రైతాంగం కూగా వాగుల ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. వాగు పరిశీలనకు వెళ్లిన ప్రత్తిపాటి వెంట నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని సాహితి.



భట్టిప్రోలు,పెన్ పవర్(జూన్ 01): సాధారణ కుటుంబం నుండి ఐఐటి స్థాయికి ఎదిగిన సాహితి అనే విద్యార్థిని. భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామానికి చెందిన జి.హనుమంతరావు కుమార్తె జి.సాహితీ అందరూ గర్వించే విధంగా భారతదేశంలోని అత్యున్నత పరీక్ష అయిన జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ ఎగ్జామ్స్ లో విజయం సాధించింది. జనవరి, ఏప్రిల్ నెలలో జరిగిన జేఈఈ మెయిన్స్ లో అడ్వాన్స్ కు క్వాలిఫై అయ్యి ,మే నెలలో జరిగిన ఎంతో ప్రాముఖ్యత కలిగిన జేఈఈ అడ్వాన్స్ లో మంచి మార్కులు సాధించింది. సోమవారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల లో మంచి ర్యాంక్ సాధించి ఎంతో ప్రఖ్యాతిగాంచిన ఐఐటి లో సీటు సాధించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐఐటి లో సీటు రావడానికి ఎంతో కష్టపడి రోజుకు 15 గంటలు కష్టపడి చదివి ర్యాంక్ సాధించానని సాహితీ తెలిపారు. దీని కారణం తల్లిదండ్రులు మరి దేవుని కృప అని ఆనందన వ్యక్తం చేసింది. కష్టపడితే ప్రతి ఒక్కరికి సాధ్యమని,తన అనుభవంతో చెబుతున్నామని సాహితీ తెలిపింది. అలాగే ఈ సంవత్సరం జరిగిన ఇంటర్ ఫలితాల్లో కూడా 957 ఉన్నతమైన స్థాయిలో మంచి మార్కులు సాధించినట్లు ఆమె పేర్కొన్నారు.

# యువత చైతన్యవంతం కావాలి

## మన బ్యాక్ గ్రౌండ్ కమ్యూనిస్ట్ పార్టీ - దాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు

## నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు





నరసరావుపేట, పెన్ పవర్ జూన్ 01: నరసరావుపేట మండలం కోటప్పకొండలో కమ్యూనిస్ట్ పార్టీ అనుబంధ సంస్థ ఆలిండియా యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో యువతకు విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కమ్యూనిస్ట్ ఉద్యమ నేపథ్యాన్ని, పోరాట స్ఫూర్తిని యువతకు గుర్తు చేశారు. సోమవారం కోటప్పకొండ శ్రీ షిరిడి సాయిబాబా కమ్యూనిటీ హాల్‌లో అయిఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మన బ్యాక్ గ్రౌండ్ కమ్యూనిస్ట్ పార్టీ. దాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు అని స్పష్టం చేశారు. వందేళ్ల కమ్యూనిస్ట్ ఉద్యమ చరిత్రను ప్రస్తావిస్తూ మనమే రాజకీయం జేయాలి, మనమే ఉపాధ్యాయులు కావాలి అని యువతకు పిలుపునిచ్చారు. గత రోజుల్లో కమ్యూనిస్ట్ నాయకులంతా పోరాటాలు చేశారని, అమరులైన వారి కుటుంబాలను కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని గుర్తు చేశారు. పేదవాళ్ళం కావడం తప్పు కాదు పేదవాళ్ళుగా చనిపోవడం తప్పు అని అన్నారు.. కమ్యూనిస్ట్ పార్టీలో చేరండి, ఎర్ర జెండా పట్టుకోండి. కానీ నీతి, నిజాయితీ, ధైర్యాన్ని వదిలిపెట్టొద్దు అని యువతకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థి సంఘాలన్నీ కలిసి పని చేయాలని కోరారు. ఎ్‌ఖీ ద్వారా ట్రైనింగ్ పొందిన వెయ్యి మంది యువత సమాజంలోకి వెళ్లి పది లక్షల మందికి పాఠాలు చెప్పే శక్తి కలిగి ఉంటారన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ కామ్రేడ్ అంటేనే రియల్ హీరో అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఈ శిక్షణ తరగతులు కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా ఏర్పాటు చేశామని తెలిపారు.

ఇవాళ ధనవంతులకే రాజకీయం అనుకోవడం తప్పు అని అన్నారు. కృషి, పట్టుదలతో పాటు సమాజాన్ని చైతన్యం చేయగలిగే పరిజ్ఞానాన్ని పెంచుకోగలిగితే ప్రతి ఒక్కరు ప్రజాప్రతినిధులుగా ఎదగవచ్చని అన్నారు. యువత విద్య, ఎకనామిక్స్, పాలిటిక్స్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లకు కమ్యూనిస్ట్ పార్టీ వాళ్ళంటే చాలా ఇష్టం అని, మీరందరూ వారి గుండెల్లో ఉంటారు అని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఎ్‌ఖీ నాయకులు రాంబాబు, వరదయ్య, కమ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ శిక్షణ తరగతులు వారం రోజుల పాటు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# వేసవి శిక్షణా శిబిరాలు క్రీడాకారులకు ఎంతో ఉపయోగం

## వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు





నరసరావుపేట, పెన్ పవర్ జూన్ 01: వేసవి శిక్షణా శిబిరాలు విద్యార్థులను క్రీడాకారులుగా తయారు చేయటానికి ఎంతో ఉపయోగపడ్డాయని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. సోమవారం స్థానిక శ్రీ తిలక్ మున్సిపల్ హై స్కూల్‌లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, డీఎస్ఏ పల్నాడు జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు విశిష్ట అతిథిగా హాజరై మాట్లాడుతూ. వేసవి సెలవుల్లో విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేసవి శిక్షణ తరగతులను నిర్వహించి ప్రోత్సహిస్తోందని ఆయన తెలిపారు. శాప్ చైర్మన్, క్రీడా శాఖ మంత్రి ప్రోత్సాహంతో రాష్ట్రవ్యాప్తంగా వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారని, తద్వారా విద్యార్థులను భవిష్యత్తు క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ప్రభుత్వం పౌష్టికాహారం కూడా పంపిణీ చేస్తోందని, క్రీడలతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని వివరించారు.

కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, క్రీడా దుస్తుల స్పాన్సర్ చేసిన రిటైర్డ్ స్పెషల్ జుడీషియల్ మెజిస్ట్రేట్ డాక్టర్ జి.జే. రత్నకుమార్, (డి ఎస్ డి ఓ) పి.ఎన్. రెడ్డి, నరసరావుపేట ఉప విద్యాశాఖ అధికారి షేక్ మహబూబ్ సుభాని, సత్తెనపల్లి ఉప విద్యాశాఖ అధికారి పి. ఏసుబాబు, నరసరావుపేట మండల విద్యాశాఖ అధికారి-2 ఎస్. నాగేశ్వరరావు పాల్గొన్నారు. వాలీబాల్ కోచ్ ఇస్రాయేలు ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు జి.వి. రమణా రావు, టీడీపీ 12వ వార్డు ఇన్‌చార్జ్ భూమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో పేరు తేవాలని ఎమ్మెల్యే అరవింద బాబు ఆకాంక్షించారు.

# సమస్యను స్పష్టతతో శాశ్వత పరిష్కారం చూపండి..జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ...





విజయవాడ, పెన్ పవర్, జూన్, 01, ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను సమగ్ర సమాచారంతో, ఆర్జీదారుడి సంతృప్తే లక్ష్యంగా స్పష్టతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను అదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పేజీఆరఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి ఆర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమగ్ర సమాచారంతో నిర్దేశించిన గడువులోగా పరిష్కరించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నిబంధనలను పాటిస్తూ ఆర్జీదారుడు సంతృప్తే లక్ష్యంగా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పునరావృతమయ్యే అర్జీలకు సంబంధిత జిల్లా స్థాయి అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. అర్జీకి సంబంధించి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా పరిష్కారం చూపాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు లోపు అర్జీలను పరిష్కరించాల్సిందేనని, పరిష్కారం సంబంధిత అధికారులు పరిధిలో ఉండి కూడా పెండింగ్ ఉంటే చర్యలు తప్పవన్నారు. సంతృప్తి కరంగా పరిష్కారం చూపితే ప్రభుత్వ ఆశయం నేరవేరుతుందనే సందేశం ప్రతి అధికారి దృష్టిలో ఉండాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని అర్జీల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సి ఉందన్నారు. సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో అర్జీదారులు వినతులను సమర్పిస్తారని, వారి ఆకాంక్షను నెరవేర్చినప్పుడే అధికారుల పనితీరుకు అద్దంపట్టినట్లు అవుతుందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 167 అర్జీలు అందగా..వీటిలో ఎంఎయూడి -36, రెవెన్యూ- 22, పంచాయతీరాజ్ - 21, పోలీస్ - 16, ఏపిఎస్‌డబ్ల్యుఆరఐఇఎస్ -7, హెల్త్ -7, పౌర సరఫరాలు-6, ఇరిగేషన్ -6, విద్య 5, డిఆర్‌డిఏ -4, టెక్నికల్ ఎడ్యుకేషన్ 3, హౌసింగ్-3, ఆర్‌డబ్ల్యుఎస్ -3, ఏపీఎసఆర్టీసీ-3 డ్వామా-2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ -2, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్-2, మహిళా మరియు శిశు సంక్షేమం-2, పశుసంవర్ధక శాఖ -2, సోషల్ వెల్ఫేర్-2, ఏపిసిపిడిసిల్ -2, క్రీడలు, ఆరఅండ్‌బి, ఉద్యానవనం, బ్యాంకు సంబంధిత, విభిన్న ప్రతిభావంతులు, నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయం, సహకార సంఘాలు, ఎండోమెంట్స్,ఎక్సైజ్, కార్మిక శాకలకు సంబంధించి ఒక్కొక్క ఆర్జీ స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో డిఆర్‌వో ఎం లక్ష్మీనరసింహ, డిఆర్‌డిఏ పిడి ఎఎన్‌వి నాంచారరావు, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు ప్రత్యేక అధికారి జి. జ్యోతి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట నియోజకవర్గంలో

## పండగలాగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

### ఇంటింటికి తిరిగి పంపిణీ చేసిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు





నరసరావుపేట, పెన్ పవర్ జూన్ 01: నరసరావుపేట నియోజకవర్గం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు సోమవారం ఉదయం పండగ లాగా పంపిణీ చేశారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు నియోజకవర్గ పరిధిలోని నరసరావుపేట పట్టణంలో 24వ వార్డు ప్రశాంతి నగర్, మూడో వార్డ్ ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. అలాగే రొంపిచర్ల మండలం విప్పర్ల, మర్రిచెట్టు పాలెం, దాసరిపాలెం గ్రామాల్లో కూడా ఇదే తరహాలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలు, వృద్ధులు, వితంతువులు,

దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి నెలా ఇంటి వద్దకే పింఛన్లు అందించే గొప్ప కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇళ్ల గణనను 100 శాతం ఖచ్చితత్వంతో పూర్తి చేయాలి..నగర ప్రిన్సిపల్ సెన్సెస్ అధికారి, కమిషనర్ కె. మయూర్ అశోక్..





గుంటూరు, పెన్ పవర్, జూన్, 01, గుంటూరు నగరంలో జనాభా గణన--2026లో భాగంగా నిర్వహిస్తున్న ఇళ్ల గణన (హౌస్ లిస్టింగ్) ప్రక్రియను ఈ నెల 6వ తేదీ వరకు పొడిగించిన నేపథ్యంలో, మిగిలిన పనులను అత్యంత జాగ్రత్తగా, 100 శాతం ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని నగర ప్రిన్సిపల్ సెన్సెస్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ కె. మయూర్ అశోక్ సూపర్వైజర్లను ఆదేశించారు. సోమవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ హాల్లో ఇళ్ల గణనపై ప్రత్యేక సమావేశం జరిగింది.. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, దేశంలో అత్యంత కీలకమైన గణాంక ప్రక్రియల్లో జనాభా గణన ఒకటని, భవిష్యత్తులో ప్రభుత్వ విధానాలు, సంక్షేమ కార్యక్రమాల రూపకల్పన, మౌలిక సదుపాయాల ప్రణాళిక, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ఈ గణాంకాలు ప్రామాణిక ఆధారాలుగా నిలుస్తాయని తెలిపారు. అందువల్ల ఇళ్ల గణనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఇంటి వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని సూచించారు. జన గణన ప్రక్రియ తేలికగా, వేగంగా మరియు సమర్థవంతంగా నిర్వహించేందుకు ఇళ్ల గణనలో ఖచ్చితత్వం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. హౌస్ లిస్టింగ్ సమయంలో సేకరించిన వివరాల ఆధారంగానే తదుపరి జనాభా గణన నిర్వహించబడుతుందని, కాబట్టి ప్రతి నివాస గృహం, వాణిజ్య భవనం, సంస్థ, ఇతర నిర్మాణాల వివరాలు సక్రమంగా నమోదు కావాలని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా లాక్డ్ హౌస్లు (తాళం వేసి ఉన్న ఇళ్లు), అపార్ట్‌మెంట్ సముదాయాలు, హాస్టళ్లు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు వంటి ఇన్‌స్టిట్యూషన్ల విషయంలో సూపర్వైజర్లు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించాలని ఆదేశించారు. అవసరమైతే సంబంధిత యాజమాన్యాలతో సమన్వయం చేసుకుని పూర్తి వివరాలను సేకరించాలని సూచించారు. ఎన్యూమరేటర్లు సమర్పిస్తున్న నివేదికలను సూపర్వైజర్లు ర్యాండమ్ పద్ధతిలో తనిఖీ చేయాలని, నమోదు చేసిన వివరాలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉన్నాయో లేదో ధృవీకరించాలని కమిషనర్ తెలిపారు. ఎక్కడైనా వ్యత్యాసాలు, లోపాలు లేదా సమాచారం నమోదు చేయడంలో పొరపాట్లు గుర్తించినట్లయితే వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ప్రతి వార్డు పరిధిలో గణన పురోగతిని రోజువారీగా సమీక్షిస్తూ, పెండింగ్‌లో ఉన్న గృహాలు, లాక్డ్ హౌస్లు, ప్రత్యేక సంస్థల వివరాల సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గణనలో పాల్గొంటున్న సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి నిర్ణీత గడువులోపు నాణ్యతతో కూడిన సమాచారాన్ని సేకరించాలని కోరారు. జనాభా గణన--2026 విజయవంతంగా పూర్తయ్యేందుకు ప్రజలు కూడా సహకరించి, గణన సిబ్బందికి సరైన సమాచారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా ప్రిన్స్ పల్ అధికారి ఆదిలక్ష్మీ, చార్జ్ ఆఫీసర్లు జి. సాంబశివరావు, సిహెచ్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం జూన్ 2న గుంటూరులో మెగా జాబ్ మేళా: ఎమ్మెల్యే గళ్ళా మాధవి..

గుంటూరు, పెన్ పవర్, జూన్, 01, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తోందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే గళ్ళా మాధవి సహకారంతో జూన్ 2వ తేదీన గుంటూరులోని హిందూ ఫార్మసీ కళాశాల, అమరావతి రోడ్, నగరాలు, వేలంగిని నగర్‌లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు గళ్ళా మాధవి వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... యువతే రాష్ట్ర భవిష్యత్తు అని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో ఐటీ, నాన్-ఐటీ రంగాలకు చెందిన 30 ప్రముఖ కంపెనీలు పాల్గొంటుండగా, సుమారు 1,100 ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు వారి విద్యార్హతలు, నైపుణ్యాలను బట్టి నెలకు రూ.9,000 నుంచి రూ.35,000 వరకు వేతనాలు లభించే అవకాశం ఉందన్నారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, ఫార్మసీ, పీజీ వరకు చదువుకున్న 18 నుంచి 25 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. అభ్యర్థులు తమ బయోడేటా లేదా రెజ్యూమ్, విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు, ఆధార్ కార్డు కాపీ,



పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. జూన్ 2వ తేదీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే ఈ మెగా జాబ్ మేళాను జిల్లా యువత సద్వినియోగం చేసుకుని ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

# ఏపీ యోగా ప్రచార పరిషత్ ఏర్పాటుకు సీఎం ఆమోదం

అమరావతి: పెన్ పవర్ జూన్ 01: అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను రాష్ట్రంలో 'యోగాంధ్ర-2026' పేరుతో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్' అనే విశిష్ట నినాదంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) వేడుకల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు జరుపుతున్నామని తెలిపారు. యోగాను కేవలం ఒక రోజు కార్యక్రమంగా కాకుండా.. ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం చేయడమే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు జరుపుతున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి మంది పౌరులను యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తామన్నారు. 10 లక్షల మంది నిత్య సాధకులను తయారుచేస్తామని వెల్లడించారు. గతేడాది 1.5 లక్షల మంది శిక్షకుల ద్వారా కార్యక్రమాలు జరిపామని, ఈ సంఖ్యకు అదనంగా మర్లో లక్ష మంది శిక్షకులను జత చేస్తునామని (మొత్తం 2.5 లక్షలు) తెలిపారు. ఈసారి కూడాయోగా మరియు ప్రకృతి వైద్య ప్రభుత్వ సలహాదారు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో రూపొందించిన యోగా వీడియోలను ఉచితంగా ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు.

# కన్నీటి సంద్రంలో అగరాల. --గుండెపోటుతో వైఎస్సార్‌సీపీ నేత భాస్కర్‌రెడ్డికి మృతి.

## -- నివాళులు అర్పించిన చెవిరెడ్డి కుటుంబం.





తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జూన్ 1. అగరాల గ్రామాన్ని కన్నీటి సంద్రంలో ముంచెత్తుతూ వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, అగరాల తాజా మాజీ సర్పంచ్ తూకాకుల భాస్కర్‌రెడ్డి (47) అకాల మరణం పార్టీ శ్రేణులను తీవ్ర విషాదంలోకి నెట్టింది. ప్రజలకు అండగా నిలిచే నాయకుడిగా, కార్యకర్తలకు ఆప్తుడిగా, గ్రామ ప్రజలకు కుటుంబ సభ్యుడిలా మెలిగిన భాస్కర్‌రెడ్డి సోమవారం ఉదయం ఆకస్మిక గుండెపోటుతో కన్నుమూయడం ప్రతి ఒక్కరినీ కలచివేసింది. ఆయన మరణవార్త తెలిసిన క్షణం నుంచే అగరాల గ్రామం శోకసంద్రంగా మారగా, గ్రామ వీధులన్నీ విషాద ఛాయలతో నిండిపోయాయి. గుండెపోటుకు గురైన భాస్కర్‌రెడ్డిని కుటుంబ సభ్యులు అత్యవసరంగా స్విమ్స్ ఆసుపత్రికి తరలించగా, సమాచారం అందుకున్న వైఎస్సార్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అక్కడికి చేరుకుని వైద్యులతో మాట్లాడారు. వైద్యులు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో భాస్కర్‌రెడ్డి తుదిశ్వాస విడిచారు. ఈ వార్తతో పార్టీ శ్రేణులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

జనసంద్రంగా మారిన అగరాల

భాస్కర్‌రెడ్డి పార్థీవదేహాన్ని అగరాలకు తరలించగానే వేలాదిమంది గ్రామానికి చేరుకున్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తండోపతండాలుగా వచ్చి తమ అభిమాన నేతకు నివాళులు అర్పించారు. భాస్కర్‌రెడ్డి చివరి చూపు కోసం ప్రజలు బారులు తీరగా, గ్రామమంతా రోదనలతో మారుమోగింది. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే నాయకుడిని కోల్పోయామని పలువురు కన్నీరుమున్నీరయ్యారు.

చెవిరెడ్డి రాకతో భావోద్వేగ దృశ్యాలు

భాస్కర్‌రెడ్డి పార్థీవదేహానికి నివాళులు అర్పించేందుకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులు అగరాలకు చేరుకోగానే అక్కడి వాతావరణం మరింత ఉద్విగ్నంగా మారింది. మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు చెవిరెడ్డిని చూసి బోరున విలపించారు. ముఖ్యంగా భాస్కర్‌రెడ్డి సోదరుడు, మాజీ సింగిల్ విండో చైర్మన్ దేవారెడ్డి కన్నీరుమున్నీరవుతూ రోదించిన తీరు అక్కడున్న వారందరినీ కంటతడి పెట్టించింది. అనంతరం చెవిరెడ్డి దంపతులు భాస్కర్‌రెడ్డి పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. భాస్కర్‌రెడ్డి మృతి పార్టీకి మాత్రమే కాదు, తమ కుటుంబానికి కూడా తీరని లోటు అన్నారు. ఒక నమ్మకమైన సహచరుడిని, ఆత్మీయుడిని కోల్పోయాం అంటూ చెవిరెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు.

పార్టీ జెండా కప్పి.. పాడె మోసి రుణం తీర్చుకున్న చెవిరెడ్డి కుమారులు

భాస్కర్‌రెడ్డికి తుది వీడ్కోలు సందర్భంగా వైఎస్సార్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హర్షిత్‌రెడ్డిలు ఆయన పార్థీవదేహంపై వైఎస్సార్‌సీపీ జెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఇంటి నుంచి శ్మశానం వరకు భాస్కర్‌రెడ్డి పాడెను స్వయంగా మోసి చిట్టచివరి గౌరవాన్ని, ఆయనపై తమకున్న ఆప్యాయతను చాటుకున్నారు. గ్రామ సమీపంలోని వారి వ్యవసాయ భూమిలో అంత్యక్రియలు నిర్వహించగా, వేలాదిమంది ప్రజలు పాల్గొని అశ్రు నయనాలతో తుది వీడ్కోలు పలికారు. భాస్కర్‌రెడ్డి అకాల మరణం అగరాల గ్రామానికే కాదు, చంద్రగిరి నియోజకవర్గ రాజకీయాలకు కూడా తీరని లోటుగా మిగిలిందని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు.

# జర్నలిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న, వారి పిల్లలకు, ప్రవేట్, కార్పొరేట్ స్కూల్స్ లలో, 50శాతం రాయితీ ఇవ్వాలి...



గుంటూరు, పెన్ పవర్, జూన్, 01, గుంటూరుజిల్లా లో జర్నలిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న, వారి పిల్లలకు, ప్రవేట్, కార్పొరేట్ స్కూల్స్ లలో, 50శాతం రాయితీ ఇవ్వాలని కోరుతూ, ఈరోజు గుంటూరుజిల్లా కలక్టరేట్ శంకరన్ హాల్ లో జరిగిన పిజిఆర్ఎస్ లో, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆశీతోష్ శ్రీవత్సవ కు, ఏ పి డబల్యు జె ఫ్ అనుబంధ సంస్థ ఏ పి బి జె ఏ , గుంటూరుజిల్లా ఆధ్వర్యంలో వినతిపత్రంఅందజేశారు. జాయింట్ కలెక్టర్ ను కలసిన వారిలో, ఏ పి బి జె ఏ అధ్యక్షులు బి.సువర్ణబాబు, గుంటూరుజిల్లా ప్రధాన కార్యదర్శి కేశంశెట్టి శ్రీనివాసరావు, ఏ పి డబ్ల్యు జె ఫ్ జిల్లా అధ్యక్షులు పి.సాయికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పులివర్తి హరీష్ కుమార్, అసోసియేషన్ సభ్యులు, రాజేష్, వంశీ, శైలజ, తదితరులు పాల్గొన్నారు...

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక...జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ..



గుంటూరు, పెన్ పవర్, జూన్, 01, (పీజీర్స్ )లో వచ్చే అర్జీలను సకాలంలో, ప్రజలకు సంతృప్తి కలిగేలా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీలను ఎక్కువకాలం పెండింగ్‌లో ఉంచకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలని, పరిష్కారం చేయకుండానే అర్జీలను మూసివేసే అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. దివ్యాంగులు, వృద్ధుల వద్దకు వెళ్లి స్వయంగా అర్జీలు స్వీకరించారు. అనంతరం చేతన ఫౌండేషన్ సహకారంతో దివ్యాంగులకు వీల్‌చైర్లను పంపిణీ చేసి, ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు.

# రక్సౌల్ రైలును ప్రారంభించిన ఎంపీ,ఎమ్మెల్యే.




తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జూన్ 1. తిరుపతి నుండి రక్సౌల్ కు రెగ్యులర్ నడిచే రైలును ప్రారంభించారు తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి , తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు. గుంతకల్ డివిజన్ వాణిజ్య అధికారి మోహనకృష్ణలతో కలిపి సోమవారం ఉదయం 8:15 నిమిషాలకు పచ్చ జెండా ఊపి 6 వ నెంబరు ప్లాట్ఫారం నుండి ప్రారంభించారు. గుంతకల్ డివిజన్ ఆధ్వర్యంలో రైలు నెంబరు 17433/17434 బయలుదేరింది. గతంలో 07051/07052 ప్రత్యేక రైలుగా నడిచిన రైలు, శాశ్వత రూపం కల్పిస్తూ రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ నడుస్తుందన్నారు ఈ రైలు తిరుపతి నుంచి బయలుదేరి రేణిగుంట, కడప, గుంతకల్, రాయచూర్, వికారాబాద్ మార్గాల ద్వారా ప్రయాణించి సాయంత్రానికి సికింద్రాబాద్ చేరుకుంటుంది. అనంతరం చర్లపల్లి, కాజీపేట, మంచిర్యాల, బిలాస్‌పూర్, రాంచీ, చిత్తరంజన్ తదితర ప్రధాన స్టేషన్ల మీదుగా సుమారు 2,795 కిలోమీటర్లు ప్రయాణించి రక్సౌల్ జంక్షన్ చేరుకుంటుంది. ఈ కార్యక్రమంలో గుంతకల్ మండల వాణిజ్య అధికారి, స్టేషన్ డైరెక్టర్ మోహనకృష్ణ స్టేషన్ మేనేజర్ చిన్న రెడ్డప్ప, కమర్షియల్ విభాగం సీసీఐ శ్రీకాంత్ మురళీకృష్ణ, తిరుపతి ఆర్పీఎఫ్ అధికారులు జి ఆర్ పి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# అడవి రాజుపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ..


- ఇంటింటికి వెళ్లి అధికారులు,పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ అందజేసిన..ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి
- ఆపరేషన్ క్లీన్ స్వీప్‌లో పాల్గొని పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి..
- రచ్చబండ వద్ద ప్రజా దర్బార్ నిర్వహించి అర్జీలు స్వీకరించిన..ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి






కావలి పెన్ పవర్ (స్టాఫ్ రిపోర్టర్ ) జూన్:1 కావలి మద్దూరుపాడు అడవి రాజుపాలెంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితర లబ్ధిదారులను స్వయంగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్‌కు అర్హత ఉండి ఇంకా మంజూరు కాని వారి వివరాలను సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులతో కలిసి ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని రహదారులు, కాలువలు, డ్రైనేజీలు, చెత్త సేకరణ ప్రాంతాలను పరిశీలించి పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, “పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోంది. అడవి రాజుపాలెంలో పర్యటించి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేయడం ఆనందంగా ఉంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ మంజూరు అయ్యేలా చర్యలు కొనసాగిస్తున్నాం” అన్నారు. కావలి మున్సిపాలిటీ పరిధిలోని 40 వార్డుల్లో మే 22వ తేదీ నుంచి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 20వ తేదీలోపు అన్ని వార్డుల్లో డ్రైనేజీల శుభ్రత, చెత్త తొలగింపు, పారిశుద్ధ్య పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఎక్కడైనా పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగకపోతే శానిటేషన్ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ కమిషనర్ లేదా ఎమ్మెల్యే కార్యాలయానికి సమాచారం అందించాలని ప్రజలను కోరారు. పరిశుభ్రత విషయంలో ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా ఉంచి మున్సిపల్ సిబ్బందికి అందించాలని చెప్పారు. చెత్తను రోడ్లపై లేదా డ్రైనేజీల్లో వేయడం వల్ల పరిసరాలు కలుషితమవడంతో పాటు దోమలు, ఈగలు పెరిగి ప్రజారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు.”మన ఇంటిని ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటామో, మన వీధిని, మన గ్రామాన్ని కూడా అలాగే శుభ్రంగా ఉంచుకోవాలి. మున్సిపల్ సిబ్బంది నిరంతరం పనిచేస్తున్నప్పటికీ ప్రజల సహకారం లేకుండా పూర్తి స్థాయి పరిశుభ్రత సాధ్యం కాదు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యతను తీసుకుంటే పరిశుభ్రమైన కావలిని నిర్మించగలం. దోమలు లేని,మురుగు సమస్యలులేని,ఆరోగ్యకరమైన కావలిగా తీర్చిదిద్దడం అందరి బాధ్యత” అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం అడవి రాజుపాలెం రచ్చబండ వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తుల నుంచి వినతిపత్రాలు, అర్జీలు స్వీకరించారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీలు, విద్యుత్, సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులు, మార్గదర్శకత్వంలో కావలి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. కావలి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి కొనసాగిస్తామని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్,పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, ఒకటో వార్డు టిడిపి ఇంచార్జ్ కొండ వెంకట్రావు,వార్డ్ అధ్యక్షుడు పులిమెట్ల వెంకట నారాయణ,పిలిమెట్ల సుబ్రహ్మణ్యం,కొమర వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు గంగిరెడ్డి,వార్డ్ అధ్యక్షుడు పులిమెట్ల వెంకట నారాయణ,పిలిమెట్ల సుబ్రహ్మణ్యం, కొమర వెంకటేశ్వర్లు, చీరల శ్రీనివాసులు, రావినూతల మురళి,అక్కలికుంట జీవ, అక్కిలి గుంట వెంకటేశ్వర్లు..పోతన బోయిన మహేశ్వరరావు,అక్కిలిగుంట యానాది, కడెం నాగార్జున,పిలిమిట్ల వెంకట్రావు,స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామ పెద్దలు,మహిళలు, లబ్ధిదారులు పాల్గొన్నారు..

# టీడీపీ మహిళా నాయకురాలు షేక్ అర్షియా బేగం కుమార్తె నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న..ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి..





కావలి, పెన్ పవర్ (స్టాఫ్ రిపోర్టర్ ) జూన్:1 కావలి పట్టణ టీడీపీ మహిళాఅధ్యక్షురాలు షేక్ అర్షియా బేగం కుమార్తె నిశ్చితార్థ వేడుక సోమవారం కావలి పట్టణంలోని లేక్ హోటల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నిశ్చితార్థం చేసుకున్న జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆనందంలో భాగస్వామ్యమయ్యారు. షేక్ అర్షియా బేగం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన జంటకు శుభాకాంక్షలు తెలిపారు.

# జయరామయ్య కుటుంబానికి 5 లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జూన్ 1. ఇటీవల బస్సు దగ్ధం కేసులో బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ 18 వ వార్డుకు చెందిన కత్తి జయరామయ్య మృతి చెందిన కారణంగా , వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కారణంగా గవర్నమెంట్ తరఫున వచ్చినటువంటి 5 లక్షల రూపాయల చెక్కును గౌరవనీయులైన కోవూరు శాసన సభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ద్వారా వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడమైనది... ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మోర్ల సుప్రజ మురళి గారు, వైస్ చైర్మన్ యరటపల్లి వెంకట శివ కుమార్ రెడ్డి, ఎమ్మార్వో అంబటి వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శాంతి ప్రియ పాల్గొన్నారు...

# అనారోగ్యంతో ఉన్న టీడీపీ నేత కోట శ్రీనివాసులు రెడ్డిని పరామర్శించిన..ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి





కావలి పెన్ పవర్ ( స్టాఫ్ రిపోర్టర్) జూన్:1కావలి పట్టణం 25వ వార్డు టీడీపీ అధ్యక్షులు కోట మనోహర్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ప్రస్తుతం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కోట శ్రీనివాసులు రెడ్డి ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆరోగ్యం మెరుగుపడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వైద్యులు సూచించిన విధంగా జాగ్రత్తలు పాటిస్తూ పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.

అలాగే కుటుంబ సభ్యులతో మాట్లాడి శ్రీనివాసులు రెడ్డి ఆరోగ్యంపై వివరాలు తెలుసుకుని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి విక్రమ్ రెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు కొండప నాయుడు, శేషయ్య, బీబీజాన్,అల్లా శీను, 26వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి గంగినేని వెంకటేశ్వర్ నాయుడు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరంజీవితో చేయాలని ఉంది

**హైదరాబాద్, జూన్ 1, పెన్ పవర్:** రాజకీయంగా మాజీమంత్రి రోజా దూకుడు స్వభావంతో ఉంటారు. రాజకీయ ప్రత్యర్థులను విపరీతంగా ద్వేషిస్తుంటారు. ముఖ్యంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై ఆమె వాడే భాష, పదప్రయోగం తీవ్రంగా ఉంటుంది. ఇటీవల మెగా ఫ్యామిలీ పై కూడా ఆమె తరచూ వ్యాఖ్యానాలు చేస్తుంటారు. వారికి మద్దతుగా నిలిచే బుల్లితెర నటులపై కూడా నోరు పారేసుకున్న సందర్భాలు ఉన్నాయి. అయితే రాజకీయంగా విభేదించే రోజా సినిమాల పరంగా మాత్రం మెగా ఫ్యామిలీ వైపు మొగ్గు చూపుతుండడం విశేషం. మెగా ఫ్యామిలీతోనే తన సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తే బాగుంటుందన్న అభిప్రాయం ఆమె నోటి నుంచి వస్తోంది. చిరంజీవి అవకాశం ఇస్తే సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తానని ఆమె చెప్పుకు రావడం విశేషం.ప్రముఖ జర్నలిస్టు జాఫర్ హోస్ట్ గా వ్యవహరిస్తున్న బుల్లితెర కార్యక్రమానికి వచ్చారు మాజీ మంత్రి రోజా. ఆయన పలు ప్రశ్నలు వేశారు. సినిమా రంగంలో ఉన్న ఆ నలుగురు అగ్ర కథానాయకులు ఎవరితో సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తారని ప్రశ్నించారు. మారు మాట చెప్పకుండా మెగాస్టార్ చిరంజీవి అంటూ తేల్చి చెప్పారు రోజా. ఆయనతో అయితే డాన్స్ పోటీపడి చేయవచ్చని చెప్పుకొచ్చారు. బాలకృష్ణ అంటే వ్యక్తిగతంగా ఇష్టం కానీ.. చిరంజీవితో నటించడం అంటేనే తనకు ఆసక్తి అని నిర్మొహమాటంగా చెప్పేశారు. నాగార్జునకు తాను అభిమానిని.. ఆయనతో నటించిన అని చెప్పారు. వెంకటేష్ తో ఒకే ఒక్క సినిమా మాత్రమే చేశానని.. ఆయన విషయంలో సైతం ఆప్షన్ లేదని తేల్చి చెప్పారు రోజా.వాస్తవానికి మెగాస్టార్ చిరంజీవితో రోజాకు మంచి అనుబంధమే ఉండేది. ఆయనతో కలిసి పలు హిట్ చిత్రాల్లో నటించారు. మంత్రిగా ఎంపికైన తర్వాత చిరంజీవి ఆశీర్వాదం కూడా తీసుకున్నారు.. మరో మెగా బ్రదర్ నాగబాబుతో సుదీర్ఘకాలం ఈటీవీ జబర్దస్త్ కార్యక్రమంలో జడ్జిగా కొనసాగారు. అయితే పవన్ కళ్యాణ్ పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి ఆయనను వ్యక్తిగతంగా టార్గెట్ పెట్టుకుంటూ వస్తున్నారు. మధ్య మధ్యలో మెగా ఫ్యామిలీ పై సైతం అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలు ఉన్నాయి. కానీ సినిమాల పరంగా చిరంజీవి ద్వారా రీఎంట్రీ ఇవ్వాలన్న ఆలోచనతో రోజా ఉన్నారు. మరి అందుకు చిరంజీవి అవకాశం ఇస్తారో లేదో చూడాలి

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# సత్యసాయి జిల్లా హైవే టెండర్లలో రిగ్గింగ్ కలకలం

**అనంతపురం జూన్ 1, పెన్ పవర్:** శ్రీ సత్యసాయి జిల్లాలో జాతీయ రహదారుల నిర్వహణ టెండర్ల చుట్టూ అలుముకున్న అవినీతి నీడలు ఇప్పుడు దేశ రాజధాని ఢిల్లీకి చేరాయి. చీఎ-42, చీఎ-340 రహదారులతో పాటు పలు ఆర్ఓబీ ల నిర్వహణ కోసం కేటాయించిన రూ. 10.69 కోట్ల షార్ట్ టర్మ్ మెయింటెనెన్స్ టెండర్లలో భారీ స్థాయిలో రిగ్గింగ్ జరిగిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల అండదండలతో కొన్ని నిర్మాణ సంస్థలు కుమ్మక్కై, అర్హత గల కాంట్రాక్టర్లను ఉద్దేశపూర్వకంగా తప్పించడమే కాకుండా, ప్రభుత్వ ఖజానాను లూటీ చేసేందుకు పక్కా స్కెచ్ వేశాయన్నది ఈ వివాదంలోని ప్రధానాంశం. శ్రీ సత్యసాయి జిల్లాలో జాతీయ రహదారుల నిర్వహణ ప్రక్రియ పారదర్శకతకు పాతర వేస్తూ సాగుతోందన్న విమర్శలు వస్తున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా శాఖ ఈ పనుల కోసం టెండర్లు ఆహ్వానించిన తరుణంలో, క్షేత్రస్థాయిలో ఉన్న కొందరు ఉన్నతాధికారులు ఒక ప్రత్యేక 'రింగ్'గా ఏర్పడ్డారు. తాము అనుకున్న సంస్థలకే ఈ టెండర్లు దక్కేలా, నిబంధనలను తమకు అనుకూలంగా మార్చుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా ఈ ప్రక్రియలో పాల్గొన్న ఇతర సంస్థలను 'టెక్నికల్ గ్రౌండ్స్' పేరుతో అనర్హులుగా ప్రకటించి, పోటీ లేకుండా ఏకపక్షంగా టెండర్లను ముగించేందుకు యత్నించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ మొత్తం వ్యవహారంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ పాత్రపై తీవ్రమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంట్రాక్ట్ సంస్థలతో లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకుని, టెండర్ అంచనాలను కృత్రిమంగా పెంచి చూపడం ద్వారా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లేలా చేశారని ఆరోపణలు ఉన్నాయి. వాస్తవానికి రోడ్డు నిర్వహణకు అయ్యే ఖర్చు కంటే అంచనాలను రెట్టింపు చేసి చూపించడం వెనుక పెద్ద ఎత్తున కమీషన్ల పంపిణీ జరిగిందనే సమాచారం వెలుగులోకి వచ్చింది. కొంతమంది నిజాయితీ గల కాంట్రాక్టర్లు బిడ్డింగ్‌లో పాల్గొనకుండా అడ్డుకోవడం ఈ రిగ్గింగ్‌లో కీలక ఘట్టమని తెలుస్తోంది. కేవలం కాగితాల మీద మాత్రమే పనులు చూపించి, క్షేత్రస్థాయిలో అరకొర పనులతో బిల్లులు డ్రా చేసేలా ఈ టెండర్ల రూపకల్పన జరిగిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రోడ్ల నిర్వహణ పేరుతో అత్యవసరంగా నిధులు మంజూరు చేయించుకుని, ఆ తర్వాత నాణ్యత లేని పనులతో సరిపెట్టేందుకు ఈ నెట్‌వర్క్ సిద్ధమైంది. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల నుంచి టెక్నికల్ టీమ్ వరకు అందరూ ఏకమై ఈ అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆందోళన నిరుద్యోగ కాంట్రాక్టర్లలో వ్యక్తమవుతోంది. ఇది ప్రజాధనాన్ని నిలువునా దోచుకోవడమేనని స్థానిక నేతలు మండిపడుతున్నారు. ఈ అక్రమాలపై ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ కి , ఆ శాఖ కార్యదర్శికి బీజేపీ సీనియర్ నేత విష్ణువర్ధ్ రెడ్డి ఫిర్యాదు చేశారు. అత్యంత విలువైన ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టకుండా ఉండాలంటే, కేంద్ర విజిలెన్స్ కమిషన్ రంగంలోకి దిగి లోతైన విచారణ జరపాలని డిమాండ్లు గట్టిగా వినిపిస్తున్నాయి. టెండర్ల బిడ్డింగ్ ఓపెన్ చేయడానికి ముందే ఈ ప్రక్రియను నిలిపివేసి, ప్రతి అంచనాను మళ్లీ వెరిఫై చేయించాలని బాధితులు కోరుతున్నారు. అవినీతి అధికారుల బండారం బయటపడాలంటే టెక్నికల్ ఆడిట్ ఒక్కటే మార్గమని నిపుణులు సూచిస్తున్నారు.ప్రస్తుతం ఈ ఫైల్ ఢిల్లీలోని ఉన్నతాధికారుల పరిశీలనలో ఉంది. ఒకవేళ విచారణలో అక్రమాలు జరిగినట్లు తేలితే, సంబంధిత అధికారులపై వేటు పడటంతో పాటు టెండర్లను రద్దు చేసే అవకాశం ఉంది. జాతీయ రహదారుల నాణ్యతతో రాజీపడి, ప్రజల ప్రాణాలను పణంగా పెడుతూ సాగుతున్న ఈ రిగ్గింగ్ మాఫియాపై కేంద్రం ఎలాంటి కఠిన చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. ఈ వ్యవహారం శ్రీ సత్యసాయి జిల్లాలో రియల్ ఎస్టేట్, కాంట్రాక్టు రంగాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది.

# పంట విరామానికి రెడీ అవుతున్న అక్వా

**భీమవరం, జూన్ 1, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించి పెట్టే కీలకమైన ఆక్వా రంగం ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. సిండికేట్‌ల దెబ్బకు కుదేలవుతున్న ఆక్వా రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా పంట విరామం ప్రకటిస్తామని ఆక్వా రైతుల రాష్ట్ర సమన్వయ కమిటీ అల్టిమేటం జారీ చేసింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో రాష్ట్ర స్థాయి అత్యవసర సమావేశంలో రైతులు తమ ఆవేదనను, డిమాండ్లను వెల్లడించారు. డాలర్ల పంటగా పేరుగాంచిన ఆక్వా పరిశ్రమను సిండికేట్ వ్యవస్థలు పట్టి పీడిస్తున్నాయి. అమలాపురంలో జరిగిన ఆక్వా రైతు సంఘాల సమావేశంలో రైతులు ముక్తకంఠంతో తమ నిరసనను వ్యక్తం చేశారు. ఎగుమతిదారులు , మేత తయారీదారులు, హేచరీల యజమానులు ఒక సిండికేట్‌గా ఏర్పడి ధరలను శాసిస్తున్నారని, దీనివల్ల సామాన్య రైతు నిలువునా మునిగిపోతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన స్పందించకపోతే, ఆక్వా సాగును నిలిపివేయడం మినహా తమకు మరో మార్గం లేదని స్పష్టం చేశారు.ఆక్వా సాగులో విత్తనం దశ నుంచే మోసం మొదలవుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. కొన్ని హేచరీలు నాణ్యత లేని సీడ్‌ను పంపిణీ చేయడం వల్ల పంట ఆరంభంలోనే దెబ్బతింటోందని వారు పేర్కొన్నారు. దీనికి తోడు, మేత ధరలు అమాంతం పెంచి రైతుల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల మేత ధరల పెరుగుదలపై రైతులు నిరసన తెలపడంతో, దానికి ప్రతీకారంగా ఎగుమతిదారులు రొయ్యల కొనుగోలు ధరలను కిలోకు రూ. 50 వరకు తగ్గించేశారని, దీనివల్ల టన్నుకు రూ. 50 వేల చొప్పున రైతులు భారీగా నష్టపోతున్నారని గణాంకాలతో వివరించారు.విద్యుత్ సబ్సిడీ విషయంలో కూడా ప్రభుత్వం ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని రైతులు ధ్వజమెత్తారు. ఆక్వా జోన్, నాన్-ఆక్వా జోన్ అనే తేడాలు లేకుండా సాగు చేసే ప్రతి రైతుకు సబ్సిడీ విద్యుత్తును అందించాలని వారు డిమాండ్ చేశారు. గతంలో నిలిపివేసిన నాన్-ఆక్వా జోన్ పరిధిలోని 12 వేల విద్యుత్ కనెక్షన్లకు సబ్సిడీని తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పరిమితులు ఆక్వా సాగును మరింత భారంగా మారుస్తున్నాయని, ఇది అంతర్జాతీయ మార్కెట్‌లో మన రొయ్యల పోటీతత్వాన్ని దెబ్బతీస్తుందని హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా ఆక్వా రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్ర ఆక్వా రైతు సమన్వయ కమిటీ ని ఈ సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి అధ్యక్షుడిగా గొట్టిముక్కల గాంధీ భగవాన్ రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన ఆక్వా ప్రతినిధులు ఈ కమిటీ ద్వారా ప్రభుత్వానికి ఒక సమగ్ర నివేదికను సమర్పించనున్నారు. ఇచ్చిన గడువులోగా సమస్యలు పరిష్కారం కాకపోతే, రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆక్వా సాగును నిలిపివేసి నిరసన తెలుపుతామని వారు తేల్చిచెప్పారు. భీమవరం, కోనసీమ, కైకలూరు, ప్రకాశం, ఏలూరు వంటి ప్రధాన ఆక్వా సాగు జిల్లాల నుంచి భారీగా రైతు నాయకులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వంపై తాము ఎన్నో ఆశలు పెట్టుకున్నామని, కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి ఏమాత్రం మారలేదని వారు విమర్శించారు. ఎగుమతిదారుల ఆగడాలను కట్టడి చేయకపోతే, రాబోయే రోజుల్లో ఏపీ ఆక్వా రంగం కుప్పకూలడం ఖాయమని హెచ్చరిస్తున్నారు.

# అమరావతిపై కన్నెత్తి చూడని టాలీవుడ్



**విజయవాడ, జూన్ 1 పెన్ పవర్:**
అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. మొన్నటి వరకు ఏపీ రాజధాని ఏది అంటే చెప్పుకునే పరిస్థితిలో ప్రజలు ఉండేవారు కాదు. కానీ ఇప్పుడు మాత్రం సగర్వంగా చెప్పుకుంటున్నారు అమరావతి అని. అందుకు తగ్గట్టుగానే అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అయితే అమరావతిలో 70 ప్రభుత్వ రంగ సంస్థలు నిర్మితం అవుతున్నాయి. అందులో బ్యాంకులు సైతం ఉన్నాయి. మరో నాలుగు వరకు ప్రైవేటు యూనివర్సిటీలు, ఆస్పత్రుల నిర్మాణం జరుగుతోంది. అయితే అమరావతి ఔన్నత్యాన్ని గుర్తించిన బాలీవుడ్ సంస్థలు అమరావతిలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. భవిష్యత్తులో దక్షిణాది రాష్ట్రాల్లో అమరావతి అద్భుత నగరంగా మారుతుందని అంచనా వేస్తున్నారు బాలీవుడ్ ప్రముఖులు. అందుకే సంజయ్ దత్ లాంటివారు అమరావతికి వచ్చి.. ప్రభుత్వంతో చర్చలు జరిపి తన ఆసక్తిని బయటపెట్టారు. దీనిపై చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ సైతం సానుకూలత చూపారు. అయితే ఆయన ఒక్కరే కాదు బాలీవుడ్ ప్రముఖ సంస్థలు అమరావతిలో తమకు భూములు కేటాయించాలని కోరుతూ దరఖాస్తులు చేసుకుంటున్నాయి. అయితే వాటికి భూముల కేటాయింపుకు సంబంధించి సానుకూల నిర్ణయాలు దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.అమరావతి ఔన్నత్యాన్ని బాలీవుడ్ గుర్తించింది కానీ.. టాలీవుడ్ మాత్రం గుర్తించడం లేదు. అసలు ఏపీనే టాలీవుడ్ లెక్కచేయడం లేదు. ఏపీ పాలకుల విషయంలో కూడా అలానే ఉంది చిత్ర పరిశ్రమ పరిస్థితి. ఏపీ సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పలుమార్లు సూచించారు. కానీ ఇంతవరకు తెలుగు చిత్ర ప్రముఖులు వచ్చి సీఎం చంద్రబాబును కలిసిన పరిస్థితి లేదు. కనీసం అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు కూడా ముందుకు రావడం లేదు తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖులు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మావిగన్ అంటూ పిచ్చి ప్రతిపాదన చేస్తోంది. దానిని పట్టించుకునే పరిస్థితి ఎవరికీ లేదు. పైగా ప్రజలు కూడా పెద్దగా ఆహ్వానించడం లేదు. అమరావతికి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కూడా కల్పించింది. దీనిని గుర్తించిన ఎక్కడో ఉన్న బాలీవుడ్ పరిశ్రమ అమరావతికి వచ్చేందుకు సిద్ధపడింది. కానీ ఇక్కడ వ్యాపారం చేసుకుని లాభాలు ఆర్జిస్తున్న టాలీవుడ్ మాత్రం అమరావతి ముఖం చూడడం లేదు. ఇది ఎంత మాత్రం సహేతుకం కాదు. అమరావతి విషయంలో ఇప్పటికైనా తెలుగు చిత్ర పరిశ్రమ ఒక నిర్ణయానికి రావాలి. తెలుగు చిత్ర పరిశ్రమ అంటే హైదరాబాద్ అనే మాట దాటి ఏపీ వైపు విస్తరించాల్సిన అవసరం మాత్రం ఉంది.

# పరుగులు పెడుతున్న పోలవరం పనులు



**ఏలూరు, జూన్ 1, ( పెన్ పవర్:**
పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అత్యంత ముఖ్యమైన, దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న బహుళార్థక ప్రాజెక్టుగా గుర్తించబడుతోంది. దాదాపు ఎనిమిది దశాబ్దాలుగా ఈ ప్రాజెక్ట్ వివిధ దశల్లో కొనసాగుతూ వస్తోంది. ప్రతిపాదన స్థాయి నుంచి పూర్తిస్థాయి నిర్మాణం వరకు ఇంత భారీ సమయం తీసుకున్న ప్రాజెక్ట్ దేశంలో చాలా అరుదు. అయినప్పటికీ ఇది రాష్ట్ర అభివృద్ధికి జీవనాడిగా భావించబడుతోంది.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం 2024 నుంచి ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. 2027 జూలైలో జరిగే గోదావరి పుష్కరాల కంటే ముందే ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేయాలని లక్ష్యంగా పెట్టుకుని వేగంగా పనులు కొనసాగిస్తోంది. ఈ లక్ష్యంతో వివిధ విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.ప్రాజెక్ట్‌లో కీలకమైన భాగమైన ఎడమ కాలువ పనులు ప్రస్తుతం వేగంగా సాగుతున్నాయి. గోదావరి నది (జలాలను ఉత్తరాంధ్ర ప్రాంతానికి తరలించడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశాలలో ఒకటి. ముఖ్యంగా అనకాపల్లి , విశాఖపట్నం ( ప్రాంతాలకు నీటి సరఫరా అందించేందుకు ఈ కాలువ కీలక పాత్ర పోషించనుంది.ఎడమ కాలువలో నేషనల్ హైవేలు క్రాసింగ్ వద్ద బ్రిడ్జ్ నిర్మాణాలు, ఇతర ఇంజినీరింగ్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఈ పనులు దాదాపు ముగింపు దశకు చేరుకుంటున్నాయి. పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి.ప్రణాళిక ప్రకారం మరో కొన్ని నెలల్లో ఎడమ కాలువ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. ఆ తర్వాత గోదావరి జలాలను అనకాపల్లి వరకు తరలించే ప్రక్రియను ప్రారంభించేందుకు సిద్ధం అవుతున్నారు. ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కాలువను ప్రారంభించే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఈ పనుల్లో ఆలస్యం జరగకుండా ఉండేందుకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. పనుల్లో నిర్లక్ష్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని కూడా సూచించారు.ఇక మరో ముఖ్యమైన ప్రాజెక్ట్ వెలిగొండ ప్రాజెక్ట్ పనులు కూడా పురోగతిలో ఉన్నాయి. టన్నెల్-2లో 5.2 కిలోమీటర్ల లైనింగ్ పనులు పూర్తి చేయడం ఒక కీలక మైలురాయిగా భావించబడుతోంది. హెడ్ రెగ్యులేటర్లు, రిటైనింగ్ వాల్ వంటి నిర్మాణాలు కూడా పూర్తి అయినట్లు సమాచారం.అప్రోచ్ ఛానెల్‌లో ఉన్న మట్టిని తొలగించడం, టన్నెల్-1 పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. జూన్ చివరి నాటికి అవసరమైన ప్రధాన పనులు పూర్తయ్యేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ పనుల ద్వారా రాష్ట్రంలో నీటి వనరుల నిర్వహణ మరింత బలపడనుంది.

# స్థానిక ఎన్నికలు.. ఖర్చు భరించేదెలా...

**విజయవాడ జూన్ 1, పెన్ పవర్:**
స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన తాజా సూచనలు పార్టీ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. రానున్న ఎన్నికల్లో ఎక్కడా ఏకగ్రీవాలకు అవకాశం ఇవ్వకుండా ప్రతి చోటా అభ్యర్థులను నిలబెట్టాలని ఆయన స్పష్టంగా ఆదేశించినట్లు సమాచారం. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులో పోటీ ఉండేలా చూడాలని, అభ్యర్థుల కొరత అనే కారణం వినిపించకూడదని ఆయన సూచించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అవసరమైతే బీసీ, ఎస్సీ వంటి వర్గాల నుంచి కొత్త కార్యకర్తలను ప్రోత్సహించి ఎన్నికల బరిలోకి దింపాలని కూడా ఆయన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. దీని ద్వారా స్థానిక స్థాయిలో పార్టీ బలం ఏ మేరకు ఉందో పరీక్షించుకోవాలన్న ఉద్దేశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.ఇక రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్న వైఎస్ఆర్ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నప్పటికీ క్షేత్రస్థాయి పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయని చెబుతున్నారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన పోరాటం కొనసాగిస్తున్నప్పటికీ, స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలా వద్దా అన్న సందిగ్ధంలో చాలా మంది కార్యకర్తలు ఉన్నట్లు సమాచారం. ద
ముఖ్యంగా గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, సర్పంచ్ వంటి పదవులకు పోటీ చేయాలంటే భారీగా ఖర్చు చేయాల్సి వస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఒక సర్పంచ్ స్థానం కోసం కనీసం 20 లక్షల నుంచి 30 లక్షల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని, గెలిచినా ప్రతిపక్షంలో ఉండటంతో అభివృద్ధి పనులపై ప్రభావం ఉండదన్న భావన కూడా ఉందని చెబుతున్నారు.ఇదే సమయంలో ఆర్థిక పరిస్థితులు కూడా కేడర్‌ను వెనక్కి లాగుతున్నాయని సమాచారం. చాలా మంది చిన్నస్థాయి నాయకులు, కార్యకర్తలు ఇంత భారీ ఖర్చును భరించలేమని భావిస్తున్నారని పార్టీ అంతర్గత చర్చల్లో వెలుగులోకి వస్తోంది. అయితే పార్టీ అధినాయకత్వం మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతి స్థానంలో పోటీ చేయాల్సిందే అని గట్టిగా సూచిస్తుండటంతో ఇంచార్జిలు సర్దుబాటు మార్గాలను వెతుకుతున్నారని అంటున్నారు. నియోజకవర్గ స్థాయిలో ఉన్న నాయకులు కొంత ఆర్థిక సహాయం అందిస్తారా అనే ఆశతో కొందరు
ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది.రానున్న రెండు మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సన్నాహాలు వేగవంతం చేస్తోంది. అధికార కూటమి ప్రభుత్వం
కూడా ఈ ఎన్నికలను తమ పరిపాలనపై ప్రజల్లో విశ్వాసాన్ని చూపించే అవకాశంగా చూస్తోంది. అదే సమయంలో టీడీపీ నేతృత్వంలోని కూటమి, ఎన్నికల్లో ఆధిక్యం సాధించేందుకు వ్యూహాలు రూపొందిస్తోంది. ఈ పరిస్థితుల్లో వైసీపీ కూడా పోటీకి పూర్తిగా సిద్ధమవుతూ ప్రతి గ్రామంలో పోరాటం కొనసాగించాలని భావిస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో ఆర్థిక ఒత్తిళ్లు, అభ్యర్థుల ఎంపిక సమస్యలు పార్టీ వ్యూహానికి సవాల్‌గా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఆర్సీబీ వరుస టైటిళ్ల రహస్యం ఇదే!: కోచ్ ఆండీ ఫ్లవర్




**హైదరాబాద్ పెన్ పవర్:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) వరుసగా రెండోసారి ఐపీఎల్ టైటిల్ గెలవడం వెనుక ఉన్న రహస్యాన్ని హెడ్ కోచ్ యాండీ ఫ్లవర్ వివరించాడు. 2025లో తొలి టైటిల్ గెలిచినప్పటి ఉద్విగ్నభరిత వాతావరణానికి, 2026లో టైటిల్‌ను నిలబెట్టుకున్నప్పటి నిలకడైన ప్రదర్శనకు మధ్య ఉన్న తేడాను ఫ్లవర్ విశ్లేషించాడు. ఈసారి జట్టులో ప్రగాఢ ఆత్మవిశ్వాసం ఉండటమే తమ విజయానికి ప్రధాన కారణమని స్పష్టం చేశాడు. సోమవారం జరిగిన వర్చువల్ మీడియా సమావేశంలో ఫ్లవర్ మాట్లాడుతూ, 2024 సీజన్‌లో ఎదురైన కఠిన సవాళ్లే తమను బలోపేతం చేశాయని అన్నాడు.

"2025, 2026 టైటిల్ విజయాల మధ్య కచ్చితంగా తేడాలు ఉన్నాయి. అయితే నేను 2024 సీజన్‌ను కూడా గుర్తుచేసుకోవాలి. ఆ ఏడాది తొలి అర్ధభాగంలో ఎదురైన పరాజయాలు మాలో పట్టుదలను పెంచాయి. వ్యూహాత్మకంగా కొన్ని మార్పులు చేసుకోవడానికి, ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవడానికి ఆ పరిస్థితులే కారణం" అని ఫ్లవర్ తెలిపాడు.ఫ్లవర్ ఇంకా వివరిస్తూ, "2025లో తొలిసారి టైటిల్ గెలిచాం. అయితే, ఆర్సీబీకి గతంలో టైటిల్ గెలిచిన అనుభవం లేకపోవడంతో ఆ సీజన్ లో చాలా ఒత్తిడి, అనిశ్చితి ఉండేవి. కానీ ఈ ఏడాది పరిస్థితి భిన్నంగా ఉంది. గత ఏడాది టైటిల్ గెలిచిన తర్వాత జట్టులో ఆత్మవిశ్వాసం రెట్టింపు అయింది. విరాట్ కోహ్లీ, భువనేశ్వర్ కుమార్, హేజిల్‌వుడ్, కృనాల్ పాండ్యా వంటి అనుభవజ్ఞులైన ఆటగాళ్లు జట్టులో ఉండటం కోచింగ్ సిబ్బందిగా మా పనిని సులభతరం చేసింది. ప్లేఆఫ్స్‌కు వెళ్లేటప్పుడు వారిలో కనిపించిన ఆ నమ్మకమే మమ్మల్ని గెలిపించింది" అని అన్నాడు.

**జట్టు సంస్కృతే విజయానికి పునాది**

జట్టులో ఆడే అవకాశం రాని ఆటగాళ్లను కూడా ప్రోత్సహించడం, వారిలో స్ఫూర్తి నింపడం తమ విజయానికి కీలకమని ఫ్లవర్ అభిప్రాయపడ్డాడు. "ఒక జట్టులో యువకులు, అనుభవజ్ఞులు, వివిధ దేశాల ఆటగాళ్లు ఉంటారు. అందరినీ ఒకేతాటిపైకి తీసుకురావడం పెద్ద సవాల్. ఆడని ఆటగాళ్లకు కూడా తాము ఎదుగుతున్నామనే భావన కలిగించాలి. వారికి విలువ ఇవ్వడం చాలా ముఖ్యం. అండర్-19 ప్రపంచకప్ నుంచి వచ్చిన విహాన్ మల్హోత్రా, కనిష్క్ చౌహాన్ వంటి యువ ఆటగాళ్లు విరాట్ వంటి సీనియర్లను చూసి ఎంతో నేర్చుకున్నారు" అని వివరించాడు.

ఈ విషయంలో వెంకటేశ్ అయ్యర్ అత్యుత్తమ ఉదాహరణ అని ఫ్లవర్ ప్రశంసించారు. "వెంకటేశ్ అయ్యర్ భారత్ తరఫున ఆడి, ఐపీఎల్ టైటిళు గెలిచిన అనుభవం ఉన్నా, జట్టు కూర్పు ప్రకారం కొన్ని మ్యాచ్‌లకు దూరంగా ఉండాల్సి వచ్చింది. అయినా అతను ఓపికతో ఉన్నాడు. ఫిల్ సాల్ట్ గాయంతో దూరమైనప్పుడు వచ్చిన అవకాశాన్ని అద్భుతంగా సద్వినియోగం చేసుకున్నాడు. ప్రతి మ్యాచ్‌లో కీలక పరుగులు చేసి జట్టు విజయంలో భాగమయ్యాడు. సిద్ధంగా ఉండటం అంటే ఏమిటో అతను నిరూపించాడు" అని కొనియాడాడు.సీనియర్ల పాత్రపై మాట్లాడుతూ, "విరాట్, భువీ, హేజిల్‌వుడ్ వంటి ఆటగాళ్లు ఒత్తిడిలో ప్రశాంతంగా ఉంటారు. ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌లు లేదా యాషెస్ వంటి పెద్ద టోర్నీలలో ఆడిన అనుభవం వారికి ఉంది. వారి ప్రశాంతత జట్టు మొత్తానికి పాజిటివ్ ఎనర్జీ ఇస్తుంది. ముఖ్యంగా గత రెండు సీజన్లలో భువనేశ్వర్ ఒత్తిడిలో అద్భుత ప్రదర్శనలు చేయకపోయి ఉంటే, మాకు ఈ విజయాలు దక్కేవి కావు. ఈ ఆత్మవిశ్వాసాన్ని వచ్చే సీజన్‌లో కూడా కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని ఫ్లవర్ ముగించాడు.

# క్రికెట్‌లో ఐసీసీ కీలక నిర్ణయాలు.. వెలుతురు తగ్గితే పింక్ బాల్!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖఅంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) టెస్ట్ క్రికెట్‌లో పలు కీలక మార్పులకు ఆమోదముద్ర వేసింది. అహ్మదాబాద్‌లో జరిగిన వార్షిక బోర్డు సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలలో ముఖ్యమైనది, వెలుతురు మందగించినప్పుడు పింక్ బాల్ వాడకం. టెస్ట్ మ్యాచ్‌లలో వెలుతురులేమి కారణంగా ఆట నిలిచిపోకుండా, పూర్తి ఓవర్లు జరిగేలా చూడటమే ఈ ప్రయోగం ముఖ్య ఉద్దేశం.ఈ కొత్త నిబంధన ప్రకారం, టెస్ట్ మ్యాచ్ ఎప్పటిలాగే రెడ్ బాల్‌తో ప్రారంభమవుతుంది. ఒకవేళ ఆట మధ్యలో వెలుతురు తగ్గితే, ఫ్లడ్‌లైట్ల వెలుగులో పింక్ బాల్‌తో ఆటను కొనసాగించవచ్చు. అయితే, సిరీస్ ప్రారంభానికి ముందే ఇరు జట్లు దీనికి అంగీకరించాల్సి ఉంటుంది. ఉదాహరణకు, 90 ఓవర్ల ఆటలో 75 ఓవర్లు ముగిశాక వెలుతురు తగ్గితే, మిగిలిన ఓవర్లను పింక్ బాల్‌తో పూర్తి చేస్తారు.దీంతో పాటు మరికొన్ని ముఖ్యమైన నిబంధనలను కూడా ఐసీసీ ఆమోదించింది. ఇకపై డ్రింక్స్ విరామ సమయంలో హెడ్ కోచ్‌లు మైదానంలోకి వచ్చి ఆటగాళ్లతో మాట్లాడేందుకు అనుమతి ఇచ్చారు. అలాగే, బౌలర్ల సందేహాస్పద యాక్షన్‌ను పర్యవేక్షించేందుకు మ్యాచ్ అధికారులు హాక్-ఐ డేటాను ఉపయోగించుకోవచ్చు. ఇప్పటివరకు ప్రయోగాత్మకంగా ఉన్న లెగ్-సైడ్ వైడ్ల నిబంధనను శాశ్వతం చేశారు.టీ20 మ్యాచ్‌లలో 15 నిమిషాల విరామాన్ని తప్పనిసరి చేసింది. ఆట తిరిగి ప్రారంభమైనప్పుడు బ్యాట్స్‌మెన్ సిద్ధంగా ఉండాలని పేర్కొంది. మరోవైపు, నిబంధనల ఉల్లంఘన కారణంగా క్రికెట్ కెనడా సభ్యత్వంపై ఐసీసీ తక్షణమే సస్పెన్షన్ వేటు వేసింది. అయితే, సస్పెన్షన్ కాలంలోనూ కెనడా జాతీయ జట్లు ఐసీసీ ఈవెంట్లలో పాల్గొనవచ్చని స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధనలన్నీ 2026 అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి.

క్రికెట్ కెనడాకు సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోవడానికి కొన్ని కఠినమైన షరతులు విధించింది. ఈ ప్రక్రియను ఐసీసీ నార్మలైజేషన్ కమిటీ పర్యవేక్షిస్తుంది. వారు నిర్దేశించిన మార్పులను,


నిబంధనలను విజయవంతంగా అమలు చేస్తేనే క్రికెట్ కెనడా సభ్యత్వాన్ని తిరిగి పునరుద్ధరిస్తారు. అప్పటివరకు వారి సభ్యత్వం ప్రమాదంలో ఉన్నట్లేనని ఐసీసీ పరోక్షంగా సూచించింది.ఐసీసీ బోర్డు మహిళల క్రికెట్‌కు సంబంధించి కూడా కీలక నిర్ణయాలు ఆమోదించింది. ఐసీసీ మహిళల ఛాంపియన్స్ ట్రోఫీ 2027 టోర్నమెంట్ తేదీలను మార్చింది. ఈ టోర్నీని 2027 ఫిబ్రవరి 14 నుంచి 28 వరకు నిర్వహించనున్నారు.

దీంతో పాటు, 2026లో 'ఐసీసీ మహిళల ఎమర్జింగ్ నేషన్స్ ట్రోఫీ'ని ప్రారంభించనున్నట్లు బోర్డు ధృవీకరించింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 10 జట్లు పాల్గొంటాయి. వీటిలో ఐదు పూర్తిస్థాయి సభ్య దేశాలు, ఐదు అసోసియేట్ సభ్య దేశాలు ఉంటాయి. ర్యాంకింగ్‌లు, గత టీ20 ప్రపంచకప్ క్వాలిఫికేషన్ ప్రదర్శనల ఆధారంగా జట్లను ఎంపిక చేయనున్నారు.

## రాషా థడాని యొక్క మంత్రముగ్ధులను చేసే రెడ్ లెహంగా గ్లో స్పాట్‌లైట్‌ను దొంగిలించింది



# రూ.1000 కోట్ల మూవీ.. ఓటీటీ రిలీజ్ పై చర్చేంటి?



ఓటీటీల్లోకి కొత్త సినిమాలు వస్తున్నాయంటే ప్రేక్షకుల్లో ఆసక్తి ఉండటం కామన్. ముఖ్యంగా థియేటర్లలో సంచలనం సృష్టించిన చిత్రాల విషయంలో అది మరింత ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు అలాంటి చర్చే బ్లాక్ బస్టర్ హిట్ సైకాలజికల్ హారర్ థ్రిల్లర్ అబ్సెషన్ చుట్టూ జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా భారీ విజయాన్ని అందుకున్న ఆ హాలీవుడ్ సినిమా ఎప్పుడు ఓటీటీలోకి వస్తుంది? థియేటర్లలో చూసిన వెర్షన్ నే విడుదల చేస్తారా? లేక ఎలాంటి కట్స్ లేకుండా వెర్షన్ తీసుకొస్తారా? అనే ప్రశ్నలు సోషల్ మీడియాలో ఇప్పుడు వినిపిస్తున్నాయి.ఇటీవల వరల్డ్ బాక్సాఫీస్ వద్ద అత్యంత పెద్ద సర్ప్రైజ్ గా నిలిచిన చిత్రాల్లో అబ్సెషన్ ఒకటి. చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఆ సినిమా ఓ రేంజ్ లో ప్రేక్షకులను ఆకట్టుకుంది. సైకాలజికల్ హారర్, సూపర్ నేచురల్ ఎలిమెంట్స్ తో రూపొందిన ఆ చిత్రం విడుదలైన తర్వాత మంచి మౌత్ టాక్ ను సొంతం చేసుకుంది. అదే సినిమా విజయానికి మెయిన్ రీజన్ గా మారింది.ఒక చిన్ననాటి బొమ్మ చుట్టూ తిరిగే కథను దర్శకుడు ఇంట్రెస్టింగ్ గా తెరకెక్కించారు. కోరిక నెరవేరిన తర్వాత వాటి ఎఫెక్ట్ ఎలా భయానకంగా మారుతుందనే అంశాన్ని చూపించారు. కథలోని సస్పెన్స్, భయపెట్టే సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో సినిమా వసూళ్లు రోజురోజుకూ పెరుగుతున్నాయి. బాక్సాఫీస్ వద్ద ఆ సినిమా సాధిస్తున్న వసూళ్లు కూడా అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి.భారీ బడ్జెట్ సినిమాలు పోటీలో ఉన్నప్పటికీ అబ్సెషన్ దూసుకుపోతోంది. ప్రపంచవ్యాప్తంగా వంద మిలియన్ డాలర్లకు పైగా వసూళ్లు సాధించి దాదాపు రూ.1000 కోట్ల మార్క్ కు చేరువైంది. చిన్న సినిమాగా ప్రారంభమైన ఆ చిత్రం ఇప్పుడు పెద్ద చర్చకు కారణమైంది. అయితే ప్రస్తుతం ప్రేక్షకుల దృష్టి ఓటీటీ విడుదలపైనే ఉంది. థియేటర్లలో విడుదలైన వెర్షన్ కే మంచి రెస్పాన్స్ రావడంతో అదే వెర్షన్ ను ఓటీటీలో అందుబాటులోకి తీసుకురావచ్చని ప్రచారం జరుగుతోంది.

మరోవైపు కొంతమంది అభిమానులు మాత్రం ఎలాంటి కట్స్ లేకుండా పూర్తి వెర్షన్ ను విడుదల చేయాలని కోరుతున్నారు. గతంలో కొన్ని హాలీవుడ్ చిత్రాలు థియేటర్ల వెర్షన్స్ కాకుండా సెపరేట్ వెర్షన్లతో ఓటీటీల్లో విడుదలైన సందర్భాలు ఉన్నాయి. అందుకే అబ్సెషన్ విషయంలో కూడా అలాంటి అవకాశం ఉందా అనే చర్చ సాగుతోంది. కానీ సెన్సార్ ఆర్డర్ ప్రకారం, ఇండియాలో థియేటర్లలో ప్రదర్శించిన వెర్షన్ నే ఓటీటీలో విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. దీంతో ఒక్కొక్కరు ఒక్కోలా రెస్పాండ్ అవుతున్నారు.అయితే ఇప్పటివరకు మూవీ టీమ్ నుంచి స్ట్రీమింగ్ డేట్ పై గానీ, ఓటీటీ ప్లాట్ ఫామ్ పై గానీ ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అనౌన్స్మెంట్ వచ్చిన తర్వాత క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఏదేమైనా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేసిన అబ్సెషన్ ఇప్పుడు ఓటీటీ రిలీజ్ చర్చలతో మరోసారి వార్తల్లో నిలిచింది. మరి స్ట్రీమింగ్ తేదీ ఎప్పుడు ప్రకటిస్తారో, ఇండియాలో ఏ వెర్షన్ ప్రేక్షకుల ముందుకు వస్తుందో చూడాలి.

## పెర్ల్ పర్ఫెక్షన్: సోనాల్ చౌహాన్ కలలు కనే వెల్వెట్ సొగసు



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com